AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily
బుధవారం 2, జులై 2025
సంపుటి : 15
సంచిక : 240
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్

# మహా విషాదం పుట్టెడు దుఃఖం



- సమగ్ర వివరాలపై ఆరా
- బాధ అర్థం చేసుకున్న!
- ప్రమాదానికి కారణాలపై పూర్తి నివేదిక కావాలి
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవాల న్నారు. ప్రమాదస్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమల శాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు.

వివరాలు 2లో..



## సిగాచీ యాజమాన్యంపై మండిపాటు

- చర్యలు తప్పవని హెచ్చరిక

2లో



## తెలంగాణకు మరణశాసనం రాసిన కేసీఆర్, హరీష్ రావు

- గోదావరి మిగులు జలాలపై ఎపికి అనుకూలంగా నిర్ణయం
- రాష్ట్ర నీటి హక్కులు కాపాడడంలో కేసీఆర్ పూర్తిగా విఫలం
- కాళేశ్వరంతో లక్షకోట్లు వృధా చేసిన కేసీఆర్
- అది పూర్తి చేయాలంటే మరో 50వేల కోట్లు ఖర్చు చేయాలి
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

వివరాలు 4లో..



తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాష్టానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ప్రజాభవన్ లో బనకచర్ల ప్రాజెక్టు పైనా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## పాత, కొత్త భేదం లేదు

- సమిష్టి కృషితో సత్ఫలితాలు
- స్థానిక పోరులోనే విజయం సాధిద్దాం
- బీజేపీ సారధి రామచంద్ర రావు

వివరాలు 6లో..





## బనకచర్లకు కేసీఆర్‌తోనే నాంధి

- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్

ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రెబ్యునల్ తీర్పునకు వ్యతిరేక మని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

వివరాలు 4లో..

## భూ సమస్యలకు చెక్

### ప్రతి దరఖాస్తు నమోదు
### రెవిన్యూ అధికారులతో పొంగులేటి



FILE PHOTO

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని భూభారతి పోర్టల్‌లో నమోదు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు. 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు.

# మహా విషాదం పుట్టెడు దుఃఖం

## సమగ్ర వివరాలపై ఆరా బాధ అర్థం చేసుకున్న! ప్రమాదానికి కారణాలపై పూర్తి నివేదిక కావాలి మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :







పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవా లన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ప్రమాదంపై కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి సీఎం ఆరా తీశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటనా స్థలికి రాకపోవడం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణి స్తోందన్నారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యశాఖ మంత్రులు నిరంతరం





పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం వెంట మంత్రులు శ్రీ ధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. నిన్న ఉదయం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలు డు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

## సిగాచీ యాజమాన్యంపై మండిపాటు

### చర్యలు తప్పవని హెచ్చరిక



సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు పాశమైలారం ఘటన మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇప్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అదే విధంగా తీవ్రంగా గాయపడి ఎలాంటి పని చేసుకోలేని స్థితిలో ఉన్న బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడి, తిరిగి పనిచేసుకోగలిగే వారికి రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చనిపోయిన వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, గురుకులాలో సీట్ల గురించి మాట్లాడాలని అధికారులకు సూచించామని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం తరఫున వైద్యం అందించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. సిగాచి ఫ్యాక్టరీ ప్రమాదాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీ యాజమాన్యం, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంగళవారం మంత్రులు, అధికారులతో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్.. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో ఇన్ని ప్రాణాలను బలిగొన్న ప్రమాదం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫైర్, హైడ్రా, డిజాస్టర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ ఘటనలో ఎలాంటి సహాయక చర్యలు తీసుకోవాలో ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఈ ఘటనలో అధికారిక సమాచారం ప్రకారం 36 మంది చనిపోయారని సీఎం రేవంత్ తెలిపారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 143 మంది ఉన్నారని, 58 మంది వివరాలు అధికారుల దృష్టిలోకి వచ్చాయని, మిగతా వారు శిథిలాల కింద ఉన్నారా లేక భయంతో టచ్ లోకి రాలేదా అనేది స్పష్టంగా తెలియదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలన సిద్ధం చేస్తామని చెప్పారు. ఘటనలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని.. ప్రాథమిక సమాచారం తర్వాత ప్రమాదపై పూర్తి వివరాలు చెబుతామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలను భవిష్యత్ లో జరగకుండా ఉండేందుకు.. ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్ చెప్పారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## హక్కుల సాధనకు కార్మికుల బలమైన పోరాటాలు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రంగారెడ్డి

**మిర్యాలగూడ, జూలై 1 అక్షిత ప్రతినిధి :**




కార్మికుల సంక్షేమం కోసం ఈ నెల 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో సీఐటియు నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సమస్యలను మోదీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అందరి కంటే ఎక్కవ కష్టపడి పని చేసే వారినీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. వస్తువు ఉత్పత్తికి మూలమైన పేద కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమాన్ని, చట్టాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. 11 ఏళ్లుగా వస్తువులపై ధరల బాదుడుపై ధ్వజమెత్తారు. కొత్త చట్టాలు వలన కార్మికులకు కనీస వేతనం అందదని, శ్రమకు తగ్గ వేతనం లేదని, కార్మికుల శ్రమ దోపిడీకి గురవుతారని చెప్పారు. కనీసం హక్కుల కోసం పోరాడే స్వేచ ఉందన్నారు. పారిశ్రామిక వాదులకు, కార్పొరేట్లకు అనుకూలంగా ప్రభు త్వాలు వ్యవహరిస్తూ పేదలను విస్మరిస్తున్నారని ఆరోపించారు . ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం ఉచితంగా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం పని చేయాలని, పేదల సంక్షేమ%శీ% కోసం కృషి చేయాలన్నారు. 5న అన్ని మండల కేంద్రాల్లో మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించాలని, 9 వరకు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలపాలని కోరారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని కోరారు. 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ రాస్తున్న కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, సీఐటీయూ నాయకులు రొండి శ్రీనివాస్, దయానంద్ పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలి

**మిర్యాలగూడ, జూలై 1 అక్షిత ప్రతినిధి :**




దామచర్ల మండల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో దామరచర్ల తహాసీల్దార్ జవహర్ కు మెమోరండం మంగళవారం అందజేసారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు దామరచర్ల మండల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత లింగానాయక్, మండల సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి మండల కమిటీ సభ్యులు జమ్మల కోటయ్య, పేరుపొంగు లక్ష్మయ్య, పోలేపల్లి సులేమాన్, వి.సైదా తహాసీల్దార్ జవహర్లాల్ కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామరచర్ల మండలంలో తాతల తండ్రుల దగ్గర నుండి కబ్జాలో ఉంటూ భూమి సేద్యం చేసుకున్న రైతులకు ప్రభుత్వం తలపెట్టిన భూభారతిలో దరఖాస్తు తీసుకున్న ప్రతి రైతుకు బేషరతుగా వారికి పట్టేదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని సిపిఐ విజ్ఞప్తి చేస్తా ఉందని వారన్నారు. దామరచర్ల మండలంలో అనేకమంది అసైన్ భూములు డి ఫారెస్ట్ భూములు, ఫారెస్ట్ భూములు, దేవాదాయ శాఖ భూములను కొంతమంది ఆక్రమించుకొని ఆ భూమిలో వచ్చే ఫలాలను అనుభవిస్తున్నారని వారన్నారు అలాంటి వారిని ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేసి ఆక్రమించుకున్న భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకుని భూమి లేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం వైపు నుంచి రెండుసార్లు సర్వే చేసి ఆ రైతులకు నేటికీ పాసు పుస్తకాలు ఇవ్వలేదని అలా కాకుండా వెంటనే పరిశీలన చేయగానే రైతుకు పాస్ పుస్తకాలు అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

# నిషేధిత దగ్గు మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులో పోలీస్ తనిఖీలు




**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ డ్రగ్ కంట్రోల్ టీం అందిన సమాచారం మేరకు మంగవారం పోలీసులు స్థానిక డ్రగ్ అధికారి కిరణ్ తో రంగశాయి పేట లోని ఆయుష్ మందుల షాపులో విస్తృతమైన తనిఖీలు చేయగా మత్తు కలిగించే ప్రభుత్వ నిషేధిత దగ్గు మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు పెద్ద ఎత్తున నిషేధిత దగ్గు మందులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసారు. ఈ తనిఖీల్లో ఆర్. ఐ శివ కేశవులు, ఆర్. ఎస్. ఐ మనోజ్, పూర్ణ, నాగరాజు తో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉచిత పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

విద్యార్థులకు ఇంటర్ బోర్డు సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని స్థానిక కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అన్నారు మంగళవారం కళాశాల ఆవరణలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై మంచి మార్కులు సాధించాలన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ పాష, శ్రీధర్, మహేష్,కృష్ణ ,వీరన్న ,ఈశ్వర్ నాగరాజు, మదర్ ,శ్రీనివాస్,రజిత, మణి, శైలజ, హేమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలి

## వరంగల్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్






**వరంగల్, అక్షిత బ్యూరో:**

నేరాల నియంత్రణతో పాటు, నేరస్థులను పట్టుకోవడంలో పోలీస్ అధికారులు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. జూన్ నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను సమీక్ష జరపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకై అర్బన్, మున్సిపల్, గ్రామ స్థాయిల్లోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతి వి.పి.ఓ వద్ద, నేరాల నియంత్రణకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇక ఉదయం 6గంటల వరకు పెట్రొలింగ్ కొనసాగించాలని, అలాగే పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన విధులపై ముందుగానే స్టేషన్ అధికారులు తెలియజేప్పాల్సి వుంటుందని. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి అంశంపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిప్పుడు పోలీస్ అధికారులు సంబంధిత ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో రోడ్డు ప్రమాదాలకు గల కారణలపై క్షేత్ర స్థాయిలో సమీక్ష జరపాలని సిపి తెలిపారు. యువతను రక్షించుకోవడంలో భాగంగా డ్రగ్స్ అలవాటు పడి పోలీసులకు చిక్కిన యువతను పునరావస కేంద్రాలకు తరలించి చికిత్స అందించేందుకు కార్యచరణ ప్రణాళికను రూపోందించాలని, పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ తప్పనిసరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, వరంగల్, జనగాం ఏఎస్పీలు శుభం, చేతన్, అదనపు డిసిపిలు ప్రభాకర్, బోనాల కిషన్ఇ రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# ప్రాణదాతలకు పాదాభివందనం

## జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మని ఇస్తారు వైద్యం ఎలాంటిదైనా ఎంతటిదైనా కొన ఊపిరితో వచ్చిన రోగుల కోసం యముడితో పోరాడి బతికిస్తుంటారు. అందుకే వైద్యులను దేవుళ్ళతో పోల్చుతుంటారు ప్రస్తుతం స్వార్థ సమాజంలో చాలామంది వైద్యులు నిస్వార్థంగా సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారు. కరోనా సమయంలోను అవిశ్రాంతంగా సేవలందించి లక్షల మందిని కాపాడారు. దైవం మన కంటికి కనిపించదు కానీ ధైర్యం నింపుతుంది వైద్యం మన ఆయుష్షును నిలుపుతుంది అందుకే వైద్యమే దైవం అలాంటి వైద్యం చేసే డాక్టర్ దేవుడితో సమానం ఈరోజు డాక్టర్స్ డే సందర్భంగా మిర్యాలగూడలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ డాక్టర్స్ కి చిరు సన్మానం చేసి వారి సేవలను కొనియాడి వారిని గౌరవించుకోవడం జరిగింది డాక్టర్ జె.రాజు మాట్లాడుతూ డాక్టర్స్ డే విశిష్టతను తెలియజేస్తూ ప్రతి వైద్యులు కూడా వైద్యంతో పాటు సమాజానికి ఎంతో కొంత సేవ చేయడానికి ముందుకు రావాలని తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ డాక్టర్స్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కేస రవి , ఇంటూరు శ్రీనివాస్ రెడ్డి , బాలాజీ, తులసీరామ్ ముస్తాక్ అహ్మద్, విజేందర్ ,నాగు, బసవ పున్నారావు, రోహిత్, చక్రవర్తి, మోఈజ్ ,రఫీ, శ్రీనివాసరాజు, చక్రవర్తి నాగేశ్వరరావ్ ,మహేష్ కుమార్, నాగు నాయక్, వికాస్, జాఫర్ ,ఝాన్సీ లక్ష్మీబాయి ,స్వాతి, భవాని రెడ్డి వహీదా బేగం తదితరులను నేడు జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని నల్గొండ జిల్లా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు షేక్ అహ్మద్, కార్యదర్శి తాజ్ బాబా, కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోలు యాదగిరి, ఫౌండేషన్ సభ్యులు కలిసి డాక్టర్స్ బృందానికి శాలువాతో సన్మానం చేసి మెమొంటో అందజేసి చిరు జ్ఞాపిక కూడా అందజేయడం జరిగింది.

# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల వైద్యుల దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం.




**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పున్న నాగిని, డాక్టర్ శృతి,డాక్టర్ సౌమ్యశ్రీ, బస్తీ దవాఖాన డాక్టర్ సాయిరాం హెల్త్ అసిస్టెంట్ నరసయ్య తదితరులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి గారి నేతృత్వంలో సన్మానం జరిగింది. వారు మాట్లాడుతూ వైద్యులు సమాజానికి ఎనలేని సేవలందిస్తున్నారని, వారిని గౌరవించడం మన సమాజ బాధ్యత. వారి సేవలు ఎనలేనివి అని వారు సమాజంలో గొప్ప ఉన్నతమైన స్థానాన్ని పొంది అందరి మన్ననలు పొందుతున్నారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ సీతారామరెడ్డి, డిస్టిక్ చైర్‌పర్సన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు రామస్వామి, కందిబండ శ్రీనివాస్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి అకస్మిత తనిఖీ

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

నేరేడుచర్ల మండలంలో నేరేడుచర్ల మరియు, దిర్శించర్ల పశువైద్యశాల్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో విలేకరు సమావేశంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఒక ఏడి, నలుగురు పశు వైద్యులు, 14 మంది వీఏ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,సూర్యపేట జిల్లావ్యాప్తంగా 5 ఏరియా పశు వైద్యశాల లు, 41 ప్రాథమిక పశువైద్యశాలలు, 42 సబ్ సెంటర్లు, 4 మొబైల్ పశువైద్య వాహనాలు, 80 మంది గోపాలమిత్రులు,పశు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రి అధికారితోపాటు, మేళ్లచెరువు,దొండపాడు, తమ్మారం , వైద్యశాలలో పశు వైద్యాధికారి పోస్టల్ తో పాటు 17 వి ఏ పోస్టులకు గాను 14 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో వర్షాకాలంలో పశువులు,మరియు కోళ్లు,గొర్రెలకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని,టీకాలు వేయించుకోవాలని, ఏదైనా వ్యాధి సంక్రమిస్తే వెంటనే అప్రమత్తమై పశు వైద్య సహాయ సంచాలకులు సంప్రదించాలని, అన్ని రకాల టీకాలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.జిల్లాలో 60 వేల పశువులకు కృత్రిమ గర్భదారం చికిత్సలు నిర్వహించి, టీకాలు ఉచితంగా అందిస్తామని ప్రతి వైద్యశాలలో గడ్డి విత్తనాలు 75% సబ్సిడీపై ఐదు కేజీల బ్యాగును 123 రూపాయలకు అందిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ప్రస్తుత కాలంలో పశువులకు భీమా సౌకర్యం ఏమీ అందుబాటులో లేదన్నారు. ముఖ్యంగా రైతులు ఖనిజ లవణాలను పోషకాలను గేదెలకు కృషి చేయాలన్నారు ఇందు గాను వారు హైదరాబాద్ రాజేంద్రనగర్ పశు వైద్య విశ్వవిద్యాలయం రూపొందించిన అత్యంత పోషక ఖనిజలవనాలు కలిగిన మినరల్ మిక్సర్ ప్యాకెట్నును వారు మార్కెట్లో కేజీ ప్యాకెట్ 200 రూపాయలు ఉన్న ప్యాకెట్ ను కేవలం కేజీ 50 రూపాయలకే అందిస్తామని, కోదాడలో పశు వైద్యశాలలో ఒక టన్ను మినరల్ మిక్చర్ ఖనిజలవనాలు అందుబాటులో ఉంచామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందుకుగాను ఇంకా అభివృద్ధి చేయడం కొరకు తమ వంతు కృషిగా జిల్లా కలెక్టర్ ని కూడా రీవలింగ్ ఫండు ఐదు లక్షల రూపాయలు ఏర్పాటు చేయమని అడిగామని, రానున్న రోజుల్లో ప్రతి మండలంలో రైతులకు పాడి పరిశ్రమపై పూర్తి అవగాహన కల్పించేందుకు, గేదెలకు,ఆవులకు పోషక విలువలు అందించే దిశగా క్యాంపులు ఏర్పాటు చేసి, సలహాలు సూచనలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పశు వైద్యశాల సహాయ సంచాలకులు కే సత్యనారాయణ సిబ్బంది,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# పీర్ల పండుగకు కాంగ్రెస్ నాయకులు ఘూదగోని చక్రధర్ గౌడ్ విరాళం....

నంగునూరు, అక్షిత ప్రతినిధి:

నంగునూర్ గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా మొహరం కమిటీ సభ్యులు మొహరం వేడుకలకు అవసరమైన మొత్తం లైటింగ్ డే లైట్స్, కలర్ లైట్స్, ఎలక్ట్రికల్ సామానుకావాలని కాంగ్రెస్ నాయకులు ఘూదగోని చక్రధర్ గౌడ్ ను కోరగా వెంటనే నంగునూర్ మండల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్ గౌడ్ ద్వారా అవసరమైన సామాగ్రి అందించారు. మొహరం పండుగ ఘనంగా జరపాలని ఏమైనా అవసరం అయితే కాల్ చేయండి అని చెప్పారు. కమిటీ సభ్యులు చక్రధర్ గౌడ్ కు ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్, కోల యాదగిరి, మహేష్ అనరాజు, అప్పిస నర్సిములు, పల్లపు శేఖర్, అనరాజు మహేష్,గౌరబోయిన భాస్కర్, కోల సాయిరాం, నర్సింహా రెడ్డి మెతుకు రాజిరెడ్డి, అనరాజు తరుణ్, భాను పాల్గొన్నారు.



# మానవ హక్కులకు భంగం కల్గించొద్దు

## 1500 కేసుల పరిశీలన

## డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**


గడచిన రెండున్నర నెలల్లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ తెలిపారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు వచ్చిన ఫిర్యాదులను మానవ హక్కుల కమిషన్ వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 2025 ఏప్రిల్ 17 న చార్జి తీసుకున్నదని, తనతో పాటు, మరో ఇద్దరు సభ్యులు కమిషన్లో ఉన్నారని, రాష్ట్రంలో ఎక్కడైనా మానవ హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు ఆన్లైన్ ద్వారా లేదా రాతపూర్వకంగా దరఖాస్తు ఇస్తే వాటిని పరిశీలించి వాటిపై పూర్తి విచారణ చేసిన తర్వాత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విచారణ అనంతరం అవసరమైతే ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్కర్స్ కు జీతాలు చెల్లించకపోవడం , వారి హక్కులకు, స్వేచ్ఛకు, సమానత్వానికి ఆటంకం కలిగడం, ఇలాంటివన్నీ మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తాయని ,వీటిపై ఫిర్యాదులు వచ్చినప్పుడు స్పందించడం జరుగుతుందన్నారు. కమిషన్ ఛార్జ్ తీసుకున్న సమయంలో 11,500 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, గడచిన రెండున్నర నెలల కాలంలో 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. కొన్ని సుమోటో కేసులు సైతం తీసుకోవడం జరుగుతుందని ,అలాగే బాధితుల తరపున ఇచ్చే దరఖాస్తులను సైతం కమీషన్ స్వీకరిస్తుందన్నారు. ముఖ్యంగా విద్య,వైద్య తదితర సంస్థలను సందర్శించి సరైన విధంగా అమలవుతున్నది, లేనిది పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# పండించిన రైతుకు ధర నిర్ణయాధికారమేది!

## సంపాదకీయం...

దేశంలో ఉత్పత్తికి సంబంధించిన అన్ని సరకులకు, సామగ్రికి లాభసాటి ధరలను నిర్ణయించి అమ్ముకొనే స్వేచ్ఛ వాటి ఉత్పత్తిదారులకు వుండగా, ఒక్క వ్యవసాయ ఉత్పత్తుల విషయంలోనే రైతుకు అటువంటి స్వేచ్ఛ లేకపోడం దారుణం. అన్నదాతలు చేసుకున్న పాపామో ఏమో కానీ మద్దతు ధరల కోసం ఏటా ఎదురుచూపులే. అన్యాయంగా రైతుల శ్రమ మీద దళారులు బాగు పడుతున్నారు. పంటలు పండించిన రైతులు మాత్రం రోజురోజుకీ కుంగిపోతున్నారు. ఈ దుస్థితి తొలగా లంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా అసలు ఖర్చుకి రైతు ఇంటిల్లిపాది చేసే శ్రమ విలువ ను కూడా చేర్చి ఆ మొత్తానికి ఒకటిన్నర రెట్లు మద్దతు ధరగా నిర్ణయించవలసి వుంది. రైతు కోసం ఏదైనా చేస్తామంటారు గాని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు యధాతథంగా ఇంత వరకు అమలు చేయలేక పోతున్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సాగుచట్టాలను రద్దు అయ్యాయి. కానీ రైతులకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. వ్యవసాయాన్ని ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామన్న హామీ మేరకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. మోడీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు దాటాయి. సాగుచట్టాలను రద్దు చేయాలని ఉద్యమిస్తే ,ఉద్యమ ఉధృతికి తాళలేక చివరికి వాటిని ఉపసంహరించుకొంటున్నట్టు మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ దేశానికి క్షమాపణలు చెప్పుకొన్నారు. ఏడాదిపాటు రైతులు ఉద్యమించడం వల్ల ఎందరో



బలయ్యారు. దీనిపై కించిత్తు కూడా విచారం వ్యక్తం కాలేదు. ఈ సందర్భంగా మొత్తం 23 పంటలకు మద్దతు ధరల హామీ ఇస్తూ చట్టాన్ని చేయాలన్న అన్నదాతల అసలు డిమాండ్ ఇంత వరకు నెరవేరలేదు.

దీనిపై చర్చలు జరిపి చట్టాన్ని తెస్తామని ఇచ్చిన హామీని ప్రధాని మోడీ ప్రభుత్వం మరిచిపోయింది. ఇతర అ బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం అయ్యేది. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయా నికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇవ్వాలి. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయభూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసు కనుక అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. అయితే రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశంలో ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. అయితే అలాంటిదేమీ లేకపోగా కంటితుడుపు చర్యలతో కాలం నెట్టు కొస్తున్నారు. దేశంలోని రైతుల అందరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రధాని మోడీ చేసిన వాగ్దానం మరచిపోయారు. సంస్థాగత రుణాలు అందుబాటులో లేక, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడుతున్నందున రైతులు సాగు మీద సంపాదిస్తున్న దానికి, తీర్చవలసిన అప్పుకి లంకె కుదరడం లేదు. వ్యవసాయ ఆదాయానికి మించి అప్పులు పేరుకుపోడంతో

వున్న ఎకరా, అర ఎకరా భూమిని అమ్ముకొని కౌలు రైతులుగానో, వ్యవసాయ కార్మికులుగానో మారి పోతున్న రైతులు దేశంలో ఎంతో మంది వున్నారు. ఆడపిల్ల పెళ్ళి చేయలేక ఉరి తాడును ఆశ్రయిస్తున్న వారున్నారు. రైతులకు ఇంత చేశాం, అంత చేశాం అని చెప్పుకొనే కేంద్ర ప్రభుత్వం 2020 ఆగస్టు నుంచి 2021 డిసెంబర్ వరకు దాదాపు ఏడాదిన్నర కాలం ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చరిత్రాత్మక మైన రైతు ఉద్యమం వల్ల రైతులకు గట్టిగా చేసిందేమీ లేదు. మూడు నల్ల చట్టాలను వారి ముందు ఉరి తాళ్ళ మాదిరిగా వేలాడ దీసి రెచ్చగొట్టి ఉద్యమంలోకి లాగిన తీరును దేశం ఇంకా మరచిపోలేదు. ఈ క్రమంలో మద్దతు ధరలు మరింతగా పెరగాలి. వ్వయసాయానికి ప్రధాన్యం ఇవ్వాలి. వారికి కావాలసిన వసతులను సమకూర్చి దేశంలో దీనిని అగ్రగామిగా నిలబెట్టాలి. అంతేకా కుండా... ఆదాయవనరుగా తీర్చిదిద్ది నిరుద్యోగాన్ని నిర్మూలించేలా చేయాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించాలి. అప్పుడే వ్యవసాయం బతికిబట్ట కలదు. తాజాగా చెరుకుకే కాకుండా మిగతా పంటలకు కూడా మద్దతు ధరలను పెంచాలి. వ్యవసాయానుబంధ రంగాల్లో పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధికి బాటవేయాలి. అలాగే ఈ రంగాలకు విరివిగా తక్కువ వడ్డీలకేరుణాలు ఇవ్వాలి. అప్పుడే వ్యవసాయరంగం కూడా పురోగించగలదు. నిరుద్యోగ సమస్యా తీరగలదు. దేశీయంగా వాణిజ్య పంటలకు ఎగుమతి ప్రోత్సాహకాలను కూడా అందించగలగాలి. బహుముఖంగా అభివృద్ధి చేస్తేనే అటు వ్యవసాయం పురోగమించగలదు. ఇటు నిరుద్యోగం మాసిపోగలదు.

# బనకచర్లకు కేసీఆర్‌తోనే నాంధి

### గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం–బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను



రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

# తెలంగాణకు మరణశాసనం రాసిన కేసీఆర్, హరీష్ రావు

### గోదావరి మిగులు జలాలపై ఎపికి అనుకూలంగా నిర్ణయం

### రాష్ట్ర నీటి హక్కులు కాపాడడంలో కెసిఆర్ పూర్తిగా విఫలం

### కాళేశ్వరంతో లక్షకోట్లు వృధా చేసిన కెసిఆర్

### అది పూర్తి చేయాలంటే మరో 50వేల కోట్లు ఖర్చు చేయాలి

### మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి–బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ప్రజాభవన్ లో బనకచర్ల ప్రాజెక్టు పైనా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు,ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. నీళ్ళకు తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉంది..



నీళ్లలో జరిగిన అన్యాయం పైనే తెలంగాణ ఉద్యమం కొనసాగింది.. నీళ్ల విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమే.. తెలంగాణ హక్కులు కాపాడాలనేది మా ఆలోచన అన్నారు. అయితే, కేసీఆర్, హరీష్ రావుల దగ్గరే తొమ్మిదిన్నరేళ్ల పాటు నీటి పారుదల శాఖ ఉంది.. వాళ్ళ మీద పెట్టిన నమ్మకం వమ్ము చేశారు.. వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకి గుది బండలాగా మారింది.. నికర జలాల మీద కేటాయింపుల్లో స్పష్టత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇక, కృష్ణా నదిలో 811 టీఎంసీలలో 299 టీఎంసీలు తెలంగాణకు చాలు అని కేసీఆర్ సంతకం చేసి వచ్చిండు అని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. అప్పుడు కూడా మేం అభ్యంతరం వ్యక్తం చేశాం.. పరివాహక ప్రాంతాన్ని బట్టి నీటి కేటాయింపులు చేయాలని మేం వాదించాం.. 2020లో కూడా 299 టీఎంసీలు చాలు అని చెప్పారు.. కేసీఆర్, హరీష్ రావులు నీటి కేటాయింపులు సాధించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.. కేంద్రానికి కూడా శాశ్వత పరిష్కారం ఇవ్వాలని ముందుకు రాలేదు.. కేసీఆర్ తన దాహం తీర్చుకోవడానికి.. కాళేశ్వరం పేరుతో అంచనాలు మార్చాడని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి షేప్ రావాలంటే.. ఇంకో 50 వేల కోట్లు కావాలి.. లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు .. 7 వేల కోట్ల కరెంట్ బిల్లులు అయ్యాయి.. మరో 118 టీఎంసీల నీటిని సముద్రంలో కలిపారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, గోదావరిని పూర్తిగా వాడుదామంటే నీళ్ల కేటాయింపు సమస్య, నిధుల సమస్య వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ చెప్తున్న అబద్దాలు.. మీరు జనంలోకి తీసుకెళ్లాలి అని సూచించారు. నదులు పునరుజ్జీవం కోసం కాదు.. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. అందుకు ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.. ఫామ్ హౌస్ లో ఉండి క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ఉమాభారతి దగ్గరకి వెళ్లి 3 వేల టీఎంసీల నీళ్ళు ఉన్నాయని కేసీఆర్ అన్నాడో అప్పుడే సమస్య మొదలైంది. చంద్రబాబు మేల్కొని.. తెలంగాణనీ ఇరకటంలోకి నెట్టిండు.. చంద్రబాబు వచ్చినా.. జగన్ వచ్చినా.. గోదావరి నీళ్లు తీసుకుపోతామన్నారు.. రోజా ఇంటికి వెళ్ళి.. గోదావరి నీళ్లు ఇస్తామని కేసీఆర్ అన్నారు.. కేసీఆర్ వైఖరి.. మా ఇంటికి వస్తే ఏం తెస్తావు.. మీ ఇంటికి వస్తె ఏం ఇస్తావు అన్నట్టు ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఏపి ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్న తెలంగాణ ప్రభుత్వ వాదనలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని.. అందుకే బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు తిరస్కరించిందన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వాదనలు పూర్తిగా అవాస్తమని అన్నారు. కాగా, ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని ఆంధ్రప్రదేశ్‌కు తేల్చిచెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించిందని అన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# టి20 పవర్ ప్లేలో సరికొత్త రూల్స్

## బౌలర్లకు అనుకూలంగా కొత్త నిబంధనలు

**అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుతం క్రికెట్‌లో టి20 ఫార్మాట్ హవా నడుస్తుంది. ఐపీఎల్ రాకతో టి20లకు మరింత క్రేజ్ పెరిగిపోయింది. ఫ్యాన్స్ కూడా టి20లను చూసేందుకు ఎక్కువగా ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఫ్యూచర్‌లో టెస్టు ఫార్మాట్, టి20లకు మాత్రమే ఆదరణ ఉండే అవకాశం ఉంది. వన్డేలు కనుమరుగవ్వడం ఖాయం.ఇక టి20ల్లో జూలై నుంచి కొత్త రూల్స్ రానున్నాయి. ఇందుకు సంబంధించి ఐసీసీ కీలక ప్రకటన చేసింది. టి20ల్లో జూలై నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఇందులో పవర్ ప్లేకు సంబంధించిన రూల్స్ అందరినీ ఆశ్చర్యపరిచే అవకాశం ఉంది. బౌలర్లకు అనుకూలంగా ఐసీసీ రూల్స్ ఉన్నాయి.టి20 ఫార్మాట్‌లో పవర్ ప్లే 6 ఓవర్ల పాటు ఉంటుంది. అంటే మొదటి ఆరు ఓవర్లలో 30 గజాల సర్కిల్‌లోనే 9 మంది ప్లేయర్లు ఉండాల్సి ఉంటుంది. ఆ సర్కిల్ బయట కేవలం ఇద్దరు మాత్రమే ఉంటారు. పవర్ ప్లే ముగిసిన తర్వాత 30 గజాల సర్కిల్ బయట 5గురు ప్లేయర్లు ఉంటారు.ఇక వర్షంతో మ్యాచ్ కుదించినపుడు పవర్ ప్లేలో మార్పులు ఉంటాయి. అయితే ఇంతకుముందు ఓవర్ల ప్రకారం కుదించిన పవర్ ప్లే ఉండేది. అయితే ఇకపై అది బంతుల లెక్కన ఉండనుంది. ఉదాహరణకు వర్షం కారణంగా మ్యాచ్ ఇన్నింగ్స్‌కు ఐదు ఓవర్ల పాటు కుదించాల్సి వస్తే.. అప్పుడు పవర్ ప్లే 1.3 ఓవర్లు ఉంటుంది. అంటే 9 బంతులుగతంలోనూ ఇది ఉండేది. అయితే 1.3 ఓవర్లను 2 ఓవర్లకు మార్చేవారు. అయితే ఈసారి కచ్చితత్వం ఉండాలనే ఉద్దేశంతో బంతుల లెక్కన పవర్ ప్లే ఉండనుంది. 5 ఓవర్లకు 1.3 బంతులు పవర్ ప్లే ఉంటుంది. 6 ఓవర్ల ఇన్నింగ్స్‌కు 1.5 ఓవర్లు.. అంటే 11 బంతులు పవర్ ప్లే ఉంటుంది.7 ఓవర్లకు 2.1 ఓవర్లు.. 8 ఓవర్లకు 2.2 ఓవర్లు.. 9 ఓవర్లకు 2.4 ఓవర్లు.. 10 ఓవర్లకు 3 ఓవర్లు.. 11 ఓవర్లకు 3.2 ఓవర్లు.. 12 ఓవర్లకు 3.4 ఓవర్లు.. 13 ఓవర్లకు 3.5 ఓవర్లు.. 14 ఓవర్లకు 4.1 ఓవర్లు.. 15 ఓవర్లకు 4.3 ఓవర్లు.. 16 ఓవర్లకు 4.5 ఓవర్లు.. 17 ఓవర్లకు 5.1 ఓవర్లు.. 18 ఓవర్లకు 5.2 ఓవర్లు.. 19 ఓవర్లకు 5.4 ఓవర్ల చొప్పున



పవర్ ప్లే ఉండనుంది.ఇక వైడ్స్ విషయంలోనూ రూల్స్ మారనున్నాయి. వన్డే, టి20ల్లో బంతి లెగ్ సైడ్ వెళితే చాలు వైడ్ గా ప్రకటిస్తారు. షాట్ ఆడే సమయంలో బ్యాటర్ పక్కకు జరిగినా దానిని పెద్దగా ప్రకటించుకోరు. ఈ క్రమంలో వైడ్ విషయంలో బౌలర్లకు అన్యాయం జరుగుతూ వస్తోంది. ఇకపై బంతిని విడుదల చేసే సమయంలో బ్యాటర్ కాలు ఎక్కడ ఉందనే దానిని బట్టి నిర్ణయం తీసుకుంటారు. ఐపీఎల్‌లో ఇప్పటికే ఈ తరహా రూల్ అమలులో ఉంది. తాజాగా దానినే ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా ఉపయోగించనుంది.ఇక కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ విషయంలోనూ మార్పు ఉండనుంది. గతంలోలాగా ఎవర్ని పడితే వారిని కంకషన్ సబ్ స్టిటూట్‌గా చేసే అవకాశం లేదు. ముందే పేర్లను ఇవ్వాల్సి ఉంటుంది. ఇంపాక్ట్ ప్లేయర్ విషయంలో ఎలా అయితే పేర్లు ఇస్తారో.. కంకషన్ సబ్ స్టిట్యూట్‌కు కూడా ఇవ్వాల్సి ఉంది. ఆటలో ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఉన్న ప్లేయర్లలో ఎవరికైనా తలకు గాయమై ఆడలేని స్థితిలో ఉంటే అప్పుడు కంకషన్ సబ్ స్టిట్యూట్ నుంచి రీప్లేస్ చేస్తారు.



## 58 ఏళ్లుగా ఎడ్జ్‌బాస్టన్ లో గెలవని టీమిండియా

**అక్షిత ప్రతినిధి :**

ఇక్కడ ఇప్పటి వరకు 8 టెస్ట్‌లు ఆడిన టీమిండియా.. ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఏడు మ్యాచ్‌ల్లో ఓడిన టీమిండియా ఒకే ఒక్క మ్యాచ్ డ్రా చేసుకుంది. అది కూడా 39 ఏళ్ల క్రితం(1986) డ్రా చేసుకుంది. 1967 నుంచి ఈ మైదానంలో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్న టీమిండియా ఒక్క విజయం సాధించలేదు. 2022లో చివరిసారిగా ఇక్కడ జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 378 పరుగుల భారీ లక్ష్యాన్ని చేధించింది. ఈ వేదికపై విరాట్ కోహ్లీ , రిషభ్ పంత్‌కు మెరుగైన రికార్డ్ ఉంది.ఎడ్జ్‌బాస్టన్ పిచ్ సాంప్రదాయకంగా పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా తొలి రెండు రోజులు పేస్‌కు సహకరిస్తోంది. వాతావరణం చల్లగా ఉండి, పిచ్‌పై పచ్చ గడ్డి ఉంటే బంతి స్వింగ్ అవుతోంది. మ్యాచ్ సాగుతున్నా కొద్ది పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతోంది. ఆట ఆఖరి రోజుకు చేరితే పిచ్‌పై పగుళ్లు ఏర్పడి స్పిన్‌కు అనుకూలిస్తోంది. ఇక్క టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ ఎంచుకోవడానికి మొగ్గు చూపుతోంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలో రెండో టెస్ట్‌లో బుమ్రా ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



# అమ్మకాల ఒత్తిడి..

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

**అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. మెటల్, ఆటో, రియాల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో బలమైన అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. అయితే, పీఎస్‌యూ బ్యాంక్, ఐటీ, మీడియా రంగ్లాలో కొనుగోళ్లతో నిఫ్టీ 25,500 ఎగువన ముగిసింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 84,027.33 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 84,099.53 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 83,482.13 పాయింట్లకు పడిపోయింది. చివరకు 452.44 పాయింట్లు తగ్గి 83,606.46 వద్ద ముగిసింది. నిఫ్టీ 120.75 పాయింట్లు తగ్గి 25,517.05 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.8శాతం పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ కూడా రికార్డు స్థాయిలో 57,614.50 పాయింట్లకు పెరిగింది. ఆ తర్వాత 0.2శాతం తగ్గి 57,312.75 వద్ద ముగిసింది. నిఫ్టీలో టాటా కన్స్యూమర్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హీరో మోటోకార్ప్, మారుతి సుజుకి ప్రధానంగా నష్టాలను చవిచూశాయి.ట్రెంట్, ఎస్‌బీఐ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారత్ ఎలక్ట్రానిక్స్, జియో ఫైనాన్షియల్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 2.6 శాతం పెరిగింది.

ఫార్మా ఇండెక్స్ 0.5 శాతం పెరిగింది. రియాల్టీ, ఎఫ్ఎంసీజీ, ఆటో, మెటల్ నష్టాల్లో ముగిశాయి. తెలంగాణలో రియాక్టర్ పేలుడు కారణంగా సిగాచి ఇండస్ట్రీస్ షేర్లు 11శాతం పతనమయ్యాయి. ఐడీబీఐ బ్యాంక్ షేర్లు ఒకశాతం పెరిగాయి. ఎండీ–సీఈ వో రాజీనామాతో కర్నాటక బ్యాంక్ షేర్లు 5శాతం పడిపోయాయి. దీపక్ ఫెర్టిలైజర్స్, సిటీ యూనియన్ బ్యాంక్, ఈఐడీ ప్యారీ, లారస్ ల్యాబ్స్, ఆదిత్య బిర్లా క్యాపిటల్, లాయిడ్స్ మెటల్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎస్ఆర్ఎఫ్, పూనవాలా ఫిన్‌కార్ప్, అబాట్ ఇండియా, రామ్‌కో సిమెంట్స్, ఎల్‌టీ ఫైనాన్స్, రెడింగ్టన్, జిల్లెట్ ఇండియా, హ్యుందాయ్ మోటార్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, మాక్స్ ఫైనాన్షియల్, సోలార్ ఇండస్ట్రీస్ వంటి 150 కంటే ఎక్కువ స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

## సూచీల వరుస లాభాలకు బ్రేక్

### సెన్సెక్స్ 452, నిఫ్టీ 120 పాయింట్ల పతనం

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస లాభాలకు బ్రేక్‌పడింది. వరుసగా నాలుగు రోజులుగా లాభాల్లో కదలాడిన సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతోపాటు బ్యాంకింగ్ రంగ సూచీలు తీవ్ర ఒత్తిడికి గురికావడం సూ చీల పతనానికి ఆజ్యంపోశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల వార్తలు వచ్చినప్పటికీ దేశీయ మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఫలితంగా ఇంట్రాడేలో 500 పా యింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 84 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. చివరకు 452.44 పాయింట్లు నష్టపోయి 83,606.46 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ సైతం 120.75 పాయింట్లు కోల్పోయి 25,517.05 వద్ద స్థిరపడింది.

యాక్సిస్ బ్యాంక్ 2.14 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు కొటక్ బ్యాంక్, మారుతి, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, టాటా స్టీల్ ఒక్క శాతానికి పైగా మార్కెట్ వాటాను కోల్పోయాయి.

అలాగే భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఐటీసీ, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టీలు నష్టపోయాయి.

ట్రెంట్ షేరు 3.34 శాతం బలపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు ఎస్బీఐ, బెల్, టెక్‌మహీంద్రా, ఎటర్నల్, అదానీపోర్ట్స్, టైటాన్, బజాజ్‌ఫిన్‌సర్వ్, టీసీఎస్, టాటా మోటర్స్, హెచ్‌సీఎల్

**టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ షేర్లు లాభాల్లో ముగిశాయి.**

రంగాలవారీగా రియల్టీ, బ్యాంకింగ్, ఆటో, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగ షేర్లు నష్టపోగా..కేవలం క్యాపిటల్ గూడ్స్, సర్వీసెస్, ఇండస్ట్రియల్స్, హెల్త్‌కేర్, కన్స్యూమర్ డ్యూరబుల్ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి.

# ఎస్.వి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఘనంగా 1వ వార్షికోత్సవం..

## డాక్టర్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరం. రక్తదాతల సన్మానం, ఆరోగ్య కార్డుల పంపిణీ..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక పరిధి బాహదూర్‌పల్లి లో ఎస్.వి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తమ 1వ వార్షికోత్సవాన్ని మంగళవారం డాక్టర్స్ డే పురస్కరించుకొని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం అనంతరం రక్త దానం చేసిన దాతలకు సన్మానం, అలాగే ఫ్యామిలీ హెల్త్ కార్డుల పంపిణీ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ వేడుకకు ముఖ్య అతిధులుగాపేట్ బసీరాబాద్ సీఐ శ్రీ విజయ వర్ధన్ , దుందిగల్ ఎస్సై శ్రీనివాస్ రావు హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ విజయ



వర్ధన్ మాట్లాడుతూ: ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు స్వచ్ఛందంగా రక్తం దానం చేయడం ఎంతో గొప్ప పని. ఇటువంటి రక్తదాతలు నిజమైన హీరోలు. డాక్టర్లు, ఆరోగ్య సేవకులు సమాజానికి గొప్ప సేవలందిస్తున్నారు. పోలీస్ శాఖ తరపున ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు మేము ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటాము అని అన్నారు.అలాగే, ఎస్సై శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటను ప్రతి ఒక్కరూ మనసులో వేసుకోవాలి. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచే కార్యక్రమాలు మరింత ఎక్కువగా జరగాలి. ఈ హాస్పిటల్ నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్పిటల్ ఎం.డి శ్రీ రామ్ కి అలాగే అంజనిపుత్ర బ్లడ్ సెంటర్ కు అతిథులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పేద కుటుంబాలకు హెల్త్ కార్డ్స్ పంచిన హాస్పిటల్ యాజిమాణ్యం..ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా "ఫ్యామిలీ హెల్త్ కార్డ్" ను ప్రారంభించారు. ఈ కార్డు ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల సభ్యులకు హాస్పిటల్ సేవల్లో ఒక సంవత్సరం పాటు ఉచితంగా వైద్య సలహాలు, శస్త్రచికిత్సలపై డిస్కౌంట్ రేట్స్ , తదితర వైద్య రాయితీలు అందుబాటులో ఉండనున్నాయని హాస్పిటల్ యాజమాన్యం ప్రకటించింది. ఈ ఆరోగ్య కార్డులు ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో రూపొందించబడ్డాయని, ఇందువల్ల ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగి, మెరుగైన వైద్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం సాధ్యమవుతుందని హాస్పిటల్ మేనేజ్మెంట్ స్పష్టం చేసింది. పేదల కోసం రూపొందించిన ఈ కార్యక్రమానికి అతిథులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫ్యామిలీ హెల్త్ కార్డులు మరెంతోమందికి లాభకరంగా మారుతాయని, ఇది నిజంగా ఒక సామాజిక బాధ్యతగా చూడదగ్గ కార్యక్రమమని వారు అభిప్రాయపడ్డారు...

# డాక్టర్ల సేవా మరువలేనిది

## భీమనపల్లి సైదులుమునుగోడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**



పేద ప్రజలకు డాక్టర్లు అందించే సేవ మరువలేనిదని డాక్టర్స్ డే సందర్భంగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సైదులు ఆధ్వర్యంలో మండల కేంద్రము లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన డాక్టర్లను శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించి పునర్ జన్మ ప్రసాదించే వైద్యులు దైవ సమానులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని నర్మదా, మంగి భాయ్, అలివేలు,మేఘన,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,జనిగల ముత్యాలు,ఆరేళ్ల సైదులు,పుచ్చపోతుల శ్రీను,దండు లింగస్వామి,తీగల స్వామి,యాదయ్య ఉన్నారు...

# డాక్టర్ రోశయ్య జన్మదినాన్ని రాష్ట్ర వేడుకలుగా నిర్వహించే నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపిన : రఘురామ్

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విజ్ఞప్తి మేరకు, జూలై 4వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్, ఆర్యవైశ్య మహాసభ మార్గదర్శి డాక్టర్ కొణిజేటి రోశయ్య జన్మదినాన్ని రాష్ట్ర స్థాయి వేడుకలుగా నిర్వహించనున్నట్టు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి జీవోను విడుదల చేసింది.ఈ నిర్ణయంపై వనపర్తి జిల్లా ఘనపూర్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు రఘురామ్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గ సభ్యులకు, తన తరపున మరియు రాష్ట్ర ఆర్యవైశ్యుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ రోశయ్య చేసిన సేవలకు ఇది గౌరవప్రదమైన గుర్తింపు అని పేర్కొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పెంబర్తి మహాత్మ జ్యోతిబాపులే గురుకుల మహిళా డిగ్రీ కళాశాల... అర్హులైన అభ్యర్థుల నుండి అతిథి ఆధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని... కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ పోస్టుకు ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో 55% ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బోధనలో అనుభవంతో పాటు యుజిసి నెట్ /సెట్/పిహెచ్ డి అర్హత గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తులు జులై 3వ తేదీ వరకు కళాశాలలో నేరుగా సమర్పించాలని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఇతర వివరాలకు 7013310928, 9441255110 ఈ నంబర్లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి తెలిపారు.

# పాత, కొత్త భేదం లేదు

## సమిష్టి కృషితో సత్ఫలితాలు స్థానిక పోరులోనే విజయం సాధిద్దాం బీజేపీ సారథి రామచంద్ర రావు







**హైదరాబాద్,**

ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ సమయపాలన పాటించాలి



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ హైస్కూల్ ను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్నం భోజన పథకం మెనూ పరీక్షించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన తీరు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని గుణాత్మక విద్యా అందించాలని ప్రతి ఉపాధ్యాయులు టీచింగ్ డైరీ రాయాలని బోధనోపకరణాలను ఉపయోగించి బోధన చేయాలని పాఠ్య ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. విద్యార్థులందరికీ కనీస అభ్యసన సామర్థ్యాలు రావాలని బేస్ లైన్ టెస్ట్ కండక్ట్ చేసి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. విద్యార్థులు కనీస అభ్యాస సామర్థ్యాలను సాధించేలా బేస్ లైన్ టెస్ట్ ఫలితాల ద్వారా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక మండల విద్యాధికారి మల్లికార్జునరావు, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

# చేర్యాల ఫోటోగ్రాఫర్ల నూతన కమిటీ ఎన్నిక

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చేర్యాల పట్టణ స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద గౌరవ అధ్యక్షుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో అధ్యక్షులుగా లింగంపల్లి బాబు, ఉపాధ్యక్షులుగా వల్లూరి విజయ్, కార్యదర్శి మెడబోయిన రాజు, సహాయ కార్యదర్శి తవుట సురేష్, కోశాధికారి యాట హరిబాబు, కార్యవర్గ సభ్యులు తాడూరు విష్ణు, మాదాస్ నర్సింగరావు, భూమిగారి రాజేష్, ఆకుల రాజు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుడాల రాజు, కర్క చంద్ర రెడ్డి, మల్లిపెద్ది లింగం, ఇప్పకాయల పవన్, కోయినేని శ్రీనివాస్, భాస్కర్, కూరపాటి మధు, తాడెం యాదగిరి, అంబదాసు తదితరులు ఉన్నారు.



# మనిషి ప్రాణాలను రక్షించిన డాక్టర్లే దేవుళ్లు

## చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.శ్రీను

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ఆపదలో ఉన్న మనిషి ప్రాణాలను రక్షించిన వారే డాక్టర్లే దేవుళ్ళు అని చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. శీను అన్నారు. చేర్యాల పట్టణంలో సీడీఏ (చేర్యాల డాక్టర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని మంగళవారం యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో అక్షర ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మొదట చేర్యాల గాంధీ సెంటర్



నుండి విద్యార్థులు, పట్టణ ప్రజలు, నాయకులతో డాక్టర్లు హనుమాన్ టెంపుల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి డాక్టర్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేర్యాల సిఐ శ్రీను హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు, యువకులు గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. డాక్టర్లు తన వ్యాపారం నడవడం ముఖ్యం కాదని, ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఆగిపోయే ఊపిరిని నిలిపే ప్రత్యక్ష దైవం డాక్టర్ లేనని, అనారోగ్యంతో ఉన్న మనిషి ప్రాణాలను రక్షించిన డాక్టర్లే దేవుళ్ళని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నీరేష్, స్థానిక ఎంఈఓ రచ్చ కిష్టయ్య, ప్రొహిబిషనరీ ఎస్ఐ సమత, యశోద హాస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్, చేర్యాల డివిజన్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు ఏడెల్లి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి తుంగ రఘునందన్ రాణా, బాలకిషన్, సతీష్, సిద్దిపేట ఆర్థోపెటిక్ డాక్టర్ మేక శ్రీకాంత్, స్థానిక నాయకులు, పుర్మ ఆగంరెడ్డి, దాసరి కళావతి, అంకుగారి శ్రీధర్ రెడ్డి, అందె బీరయ్య, మేడిశెట్టి శ్రీధర్, అందె అశోక్, మేక మల్లేశం, పుర్మ వెంకట్ రెడ్డి, ముస్త్యాల నాగేశ్వర్ రావు, తడక లింగమూర్తి, పాల లక్ష్మీనారాయణ, దాసరి శ్రీకాంత్, బుట్టి సత్యనారాయణ, ఎండి జహురుద్దీన్, తాటికొండ సదానందం, చందా శ్రీకాంత్, ప్రైవేటు పాఠశాల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# రూట్ మార్చిన హీరోయిన్ రష్మిక..

నేషనల్ క్రష్ రష్మిక మందన్న మొన్నటి వరకు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉంది. అన్నీ బడా చిత్రాలే. అవి కూడా పక్కా మాస్ చిత్రాలు. రణబీర్ కపూర్ సరసన యానిమల్, అల్లు అర్జున్ తో పుష్ప చిత్రాలు, విక్కీ కౌశల్ తో చావా వంటివి చేసి పెద్ద హీరోయిన్‌గా స్థానాన్ని స్థిరపరచుకొంది. తాజాగా బ్లాక్‌బస్టర్ కుబేర సినిమాలో కనిపించింది. ఇవన్నీ రెగ్యులర్ పెద్ద హీరోయిన్లు చేసే మసాలా చిత్రాలే. కానీ ఇప్పుడు ఆమె పెద్ద సినిమాలతో పాటు హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రాలవైపు వెళ్తోంది. ఇప్పటికే ఆమె రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ది గాళ్ ఫ్రెండ్ చిత్రంలో నటించింది. ఇది కూడా పూర్తిగా రష్మిక చుట్టూ తిరిగే చిత్రం. హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ. త్వరలోనే విడుదల కానుంది. ఆ సినిమా విడుదల కాకముందే ఇప్పుడు మైసా అనే హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ ఒప్పుకొంది. ఇందులో గోండ్ మహిళగా కనిపించనుంది. అంటే గిరిజన యువతి పాత్ర. ఇది పాన్ ఇండియా లెవెల్లో విడుదల కానున్న హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ.

# 'అలలు లేని సముద్రం' ట్రైలర్ విడుదల

వసంత్, భాగ్యలక్ష్మి, రమ్య హీరో హీరోయిన్లుగా దర్శకుడు టి.రాము రూపొందిస్తున్న మూవీ అలలు లేని సముద్రం. ఈ చిత్రాన్ని ప్రొడ్యూసర్ రాంరెడ్డి నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో అలలు లేని సముద్రం సినిమా ట్రైలర్‌ను గ్రాండ్‌గా లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథిగా వచ్చిన నిర్మాత బాలాజీ నాగలింగం మాట్లాడుతూ.. %-% 'దర్శకుడు రాము నాకు బాగా పరిచయం. ఆయన ఈ సినిమా చేస్తున్నానని చెప్పినప్పుడు ఇండస్ట్రీలో చిన్న చిత్రాలకు పరిస్థితులు అంత బాగా లేవని చెప్పాను.అయినా పట్టుదలగా ఆయన మూవీ రూపొందించారు. అలలు లేని సముద్రం మూవీ ట్రైలర్ బాగుంది. ఈ సినిమాకు నా వంతు సపోర్ట్ చేస్తా' అని తెలిపారు. దర్శకుడు టి.రాము మాట్లాడుతూ 'మా మూవీ ట్రైలర్ అందరికీ నచ్చిందనే అనుకుంటున్నాను. ప్రస్తుతం మా మూవీ చిత్రీకరణ దశలో ఉంది. అక్టోబర్, నవంబర్‌లో చిత్రాన్ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం. అలలులేని సముద్రం అనే టైటిల్‌కు జస్టిఫికేషన్ ఇచ్చేలా మూవీ ఉంటుంది. నా దర్శకత్వంలో మరికొన్ని మూవీస్ రాబోతున్నాయి'అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణు మాధవ్, రామ శర్మ, రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.










# విజ్జూ..నిన్ని గర్వపడేలా చేస్తా

## మైసాపై నటి రష్మిక ఆసక్తిక పోస్ట్

విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్ అంటూ కొన్నేళ్లుగా రూమర్లు వస్తున్నా వీరు మాత్రం స్పందించ ట్లేదు. ఎప్పటికప్పుడు అడ్డంగా దొరికిపోతూనే ఉన్నారు. తాజాగా రష్మిక చేసిన పోస్టు వీరిద్దరి డేటింగ్ ను కన్ఫర్మ్ చేసేలా ఉంది. రష్మిక తన మైసా సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీకి స్టార్ హీరోలు విషెస్ చెబుతున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ కూడా ఆమెకు కంగ్రాట్స్ చెబుతూ విషెస్ చెప్పారు. ఇది అద్భుతంగా ఉంటుంది అని ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దానికి రష్మిక విజయ్ దేవరకొండను ఉద్దేశిస్తూ రిప్లై ఇచ్చింది. 'విజ్జూ ఈ సినిమాతో నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా' అంటూ లవ్ ఎమోజీతో రిప్లై ఇచ్చింది. ఆమె చేసిన ఈ పోస్టు కాస్త వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండను విజ్జూ అంటూ పిలవడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఆమె పోస్టు చూసిన వారందరికీ.. ఆమె విజయ్ ను లవ్ చేస్తోందని కన్ఫర్మ్ చేసినట్టే అంటున్నారు. విజయ్ గర్వపడేలా చేయాల్సిన అవసరం ఆమెకు ఏముంది. వీరిద్దరి మధ్య ఏదో ఉంటేనే కదా ఇలాంటి రిప్లై ఇస్తుంది అని అంటున్నారు. ఏదేమైనా రష్మిక, విజయ్ తమ రిలేషన్ ను ప్రకటించకుండా.. చేయాల్సినవన్నీ చేసేస్తున్నారు. ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇలాంటి టైమ్ లో లేడీ ఓరియెంటెడ్ సినిమాను చేయడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఈ సినిమాలో వయోలెంటిక్ పాత్రలో రష్మిక నటిస్తున్నట్టు తెలుస్తోంది.

# పూర్తిస్థాయి దర్శకత్వం వహించలే..

## అప్పుడు నటనను వదిలేస్తానన్న అమీర్

'సితారే జమీన్ పర్' అంటూ ప్రేక్షకుల ముందుకువచ్చి మనసులను కదిలించారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ సినిమా విజయం తర్వాత ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనకు నటన అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. అలాగే దర్శకత్వం వైపు వెళ్లకపోవడానికి గల కారణాన్ని వివరించారు. ఆమిర్‌ఖాన్ దర్శకత్వం వహించిన ఏకైక సినిమా 'తారే జమీన్ పర్'. హిట్ టాక్‌ను సొంతం చేసుకొని ఆయనకు పేరు తెచ్చిన ఆ సినిమా తర్వాత ఆయన దర్శకత్వం వహించలేదు. తాజాగా ఈ విషయంపై మాట్లాడుతూ.. 'పూర్తిగా దర్శకుడిగా మారకపోవడానికి ఏకైక కారణం నటనపై నాకున్న ఇష్టమే. ఈ పరిశ్రమలో దర్శకత్వం, నిర్మాణం రెండూ చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఒకవేళ నేను దర్శకత్వం వైపు వెళ్తే నటన బోరింగ్‌గా అనిపిస్తుంది. బోర్ కొట్టిన పనిని నేను చేయలేను. కాబట్టి నటన మానేస్తాను. 'తారే జమీన్ పర్'కు కూడా అనుకోని పరిస్థితుల్లో దర్శకత్వం వహించాను. అప్పుడు నేనున్న పరిస్థితులు అలా ప్రేరేపించాయి' అని చెప్పారు. ఇక లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తాను నటించేది సూపర్ హీరో సినిమా అని ఆమిర్ తెలిపారు.

# డిమాండ్ పెంచేసిన శ్రీలీల

పెళ్లి సందడిసినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన శ్రీలీల ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం పడలేదు. ఎందుకంటే ఆమెకు వరుస సినీ అవకాశాలు అలా వచ్చి పడ్డాయి. నిజానికి ఆమెకు ఎన్ని హిట్ సినిమాలు ఉన్నాయో అన్ని ఎ÷-లాప్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఆమె డిమాండ్ మాత్రం తగ్గడం లేదు, సరికదా ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఇప్పటికే ఆమె రెమ్యూనరేషన్ చాలాసార్లు పెంచింది. తాజాగా బాలీవుడ్ ఆఫర్లు వస్తున్నందున ఆమె ఇప్పుడు మరోసారి రెమ్యూనరేషన్ పెంచినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు శ్రీలీల ఏకంగా ఏడు కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా హీరోయిన్‌కి రెమ్యూనరేషన్ అంటే చాలా పెద్ద అమౌంట్ అని చెప్పాలి. అయితే బాలీవుడ్ నిర్మాతలు శ్రీలీలకు ఆ మొత్తం ఇవ్వడానికి ఏమాత్రం వెనకాడడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె రెమ్యూనరేషన్ భారీగా పెంచింది. అయితే ఆమెకు 7 కోట్లు ఇవ్వడానికి తెలుగు నిర్మాతలు ప్రస్తుతానికి సిద్ధంగా లేరు. అందుతున్న సమాచారం మేరకు ఆమె ఇప్పటివరకు రెండున్నర కోట్లు ఒక్కో తెలుగు సినిమాకి తీసుకునేది. పుష్ప సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం మూడు కోట్లు తీసుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో అవకాశాలు రావడం మొదలుపెట్టాయి కదా అని, డబ్బులు డిమాండ్ చేసి ఏకంగా ఏడు కోట్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవిధంగా అఖిల్ అక్కినేని లెనిన్ సినిమా నుంచి బయటకు వెళ్లిపోవడానికి కూడా ప్రధాన కారణం ఇదే అని అంటున్నారు.



# చిట్టీల పేరుతో మోసం

## నలుగురు అరెస్ట్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రిజిస్ట్రేషన్ లేని, అక్రమ చిట్ ఫండ్, వడ్డీ వ్యాపారం చేస్తు ప్రజల సొమ్ము ఇవ్వకుండా మోసం చేసిన నలుగురి ముఠాను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ జెట్టి సోమనర్సయ్య తెలిపారు. మంగళవారం స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో నిందితులు నలుగురిని ప్రవేశ పెట్టి మాట్లాడుతూ దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన కటకం సైదిరెడ్డి శాంతినగర్ లో నివాసం ఉంటూ శాంతినగర్, సంతోష్ నగర్, రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లోనీ చిట్ ఫండ్ లో చేర్పించి లక్ష నుండి 5లక్షల విలువైన చిట్టిలలో సభ్యులుగా చేర్చుకున్నాడన్నారన్నారు. చిట్టి డబ్బులతో బియ్యం వ్యాపారం? వడ్డీ వ్యాపారం చేస్తూ సైదిరెడ్డి, కటకం వెంకట్ రెడ్డి, మామిల్ల వెంకన్న, గుణగంటి జానయ్యలు సభ్యులను, వడ్డీకి డబ్బు ఇచ్చిన వారిని తిరిగి డబ్బు ఇవ్వకుండా ఐపి పెట్టుకున్నారు. సుమారు కోటి రూపాయల వరకు చెల్లించకుండా చేతులెత్తేయడంతో బాధితులు తమకు ఫిర్యాదు చేశారనీ తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాలు వెనుక అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురిని నిందితులను అరెస్టు చేసి స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచినట్లు ఆయన తెలిపారు. చాకచక్యంగా పట్టుకున్నందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించారు. సమావేశంలో ఎస్ఐలు బి.రాంబాబు, హరీష్ రెడ్డిలున్నారు.

# మృతుడికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి ఎల్లయ్య తండ్రి దాసరి అబ్బాయ్య ఆనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాజీ టీపిసిసి సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డీ మండల సీనియర్ నాయకులు రాంబాబు, కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

## మూడేళ్లకే అది కాస్తా కూలేశ్వరంగా మారింది

## నీళ్లు ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు

## నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జీ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమిషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టీ పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జ్‌లు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్ధంగా సేవలు అందించాలి





## బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ జూలై 1 అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు వైద్య సేవలు నిస్వార్ధంగా డాక్టర్లు సేవలు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మంగళవారం జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించామని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరి సేవలందించాలని కోరారు. ఏ సమస్య వచ్చిన పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏరియా ఆసుపత్రికి బ్లడ్ బ్యాంక్ మంజూరు అయ్యిందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ నియోజకవవర్గానికి పోస్టు గ్రాడ్యుయేషన్ మెడికల్ కాలేజీ మంజురయైనదని ఆరోగ్య తెలంగాణ సాధనలో ముందుండుగు కావాలని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య భద్రతకు చేస్తున్న కృషికి డాక్టర్లు చేయుతనివ్వాలని కోరారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని ఆదర్శంగా చేయాలని ఆశ. నిబద్ధతకు సరిహద్దులు లేవు జీవులను రక్షించేందుకు కృషి చేస్తున్న డాక్టర్లు దేవ దూతలని ఆయన తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్స్ డేలో ఆయన మాట్లాడుతూ వచ్చిన పేదలకు ఎక్కడికి రిఫర్ చేయకుండా ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలా ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించాలని ఆయన కోరారు. పేదలే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని, మెరుగైన సేవలు అందించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. ఆసుపత్రులపై దాడులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదలకు వైద్య సేవలు సంపూర్ణంగా అందించాలని కోరారు. సమయపాలన పాటించాలని కోరారు. వైద్య సేవలు అందించే క్రింది స్థాయి నుండి డాక్టర్ల స్థాయి వరకు వైద్య సేవలు అందిస్తున్నందుకు శుభాకాంక్షలు అమిత్ తెలిపారు. బిసి రాయ్ ఆశయ సాధనకు కృషి చేయాలని డాక్టర్ జె.రాజు కోరారు. దాడులు చేయడం తగదు డాక్టర్ ముువ్వా రామారావు అన్నారు. డాక్టర్, రోగి రక్షణకు చట్టం ఉన్నదిల ఏదైనా న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని ఆయన అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సీనియర్, నిష్ణాతులైన, జూనియర్ డాక్టర్లను ఖాదీ టవలు, బొకేతో సన్మానించారు. తొలుత డాక్టర్ బిసి రాయ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి జోహార్లర్పించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, ఏరియా ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాస్ సమరథ్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓలు డాక్టర్ కేసా రవి, డాక్టర్ ఎస్.గీతావాణి, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ బి.నాగేందర్, డాక్టర్ కె.కృష్ణప్రసాద్, డాక్టర్ పి.పద్మనాభరెడ్డి, డాక్టర్ కె.శ్రీనివాస్ రాజు, డాక్టర్ జి.అంజయ్య, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ మంజుల, డాక్టర్ గంగవరప్రసాద్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ వేణు, డాక్టర్ భానుప్రసాద్, డాక్టర్ చందు, డాక్టర్ హెచ్కే బాబు, పిహెచ్సి డాక్టర్ ఎస్కే మోయిద్, రాజు పాల్గొన్నారు.



# పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం

## ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్

## ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు కేబినేట్ ఆమోదం


## జాతీయ క్రీడా విధానం - 2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

## కేబినేట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించ డమే లక్ష్యంగా పరిశోధన- అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. వీటిలో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ), పరిశోదన-అభివృద్ధి-ఆవిష్కరణ , జాతీయ క్రీడావిధానం 2025, తమిళనాడులో కీలక మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టు ఉన్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిశోధానాభివృద్ధి, ఆవిష్కరణ రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా రీసెర్చ్ డవలప్‌మెంట్ అండ్ ఇన్నొవేషన్ పథకానికి కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.1 లక్ష కోట్లు కేటాయించింది. ఇజ్రాయెల్, యూఎస్, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన గ్లోబల్ మోడల్స్‌ను అధ్యయనం చేసి అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ రూపొందించిన అంతర్జాతీయ రోడ్‌మ్యాప్ ఆధారంగా ఈ స్కీమ్ ఉంటుంది. ప్రైవేటు రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్టు తెలిపింది. ఈ పథకం కింద ఆర్డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ, వడ్డీరహిత దీర్ఘకాలిక ÷నాన్సింగ్ అందించనున్నారు. మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్-డ్రైవెన్ ఎకానమీకి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇఐఎ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది. గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం-2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదుపాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. దక్షిణ భారతదేశంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంలో భాగంగా తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం సెక్షన్ల మధ్య నాలుగు లేన్ల నేషనల్ హైవే విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 46.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి నిర్మాణానికి రూ.1,853 కోట్లు వ్యయం చేయనుంది



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
# తెలంగాణ దిక్సూచి
బుధవారం, 2 జూలై 2025
పేజీలు : 8

## జిల్లాలో పక్కాగా పారిశుద్ధ్య నిర్వహణ...!



వార్త 8లో

# వైద్య వృత్తి.. అత్యంత కీలకం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్య వృత్తి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని, ఆరోగ్యమే మహా భాగ్యమని మనిషికి ఎంత సంపద ఉన్నా దాన్ని అనుభవించే ఆరోగ్యం లేకపోతే అదంతా వృధా అని, అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాద స్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యునికే ఉందని అన్నారు.



వార్త 2లో



## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బీరువా బహుకరించిన సోమేశ్

వార్త 8లో



## ప్రైవేట్ పాఠశాలల విద్యా దోపిడీని అరికట్టాలి

వార్త 8లో



## మహిళా సంఘాల నూతన పాదధికారుల వివో, ఓ బి శిక్షణ

వార్త 8లో

## నేటి ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం

### అన్ని ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో

# ఇళ్ళు త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ విజయేందిర బోయి



వార్త 2లో

# వైద్య వృత్తి..అత్యంత కీలకం





## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్య వృత్తి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని, ఆరోగ్యమే మహా భాగ్యమని మనిషికి ఎంత సంపద ఉన్నా దాన్ని అనుభవించే ఆరోగ్యం లేకపోతే అదంతా వృధా అని, అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాద స్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యునికే ఉందని అన్నారు. డాక్టర్ వృత్తిని ఇతర వృత్తులతో పోల్చు కోలేమని తెలిపారు.జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన డాక్టర్లను శాలువా జ్ఞాపికలతో సన్మానించారు.డాక్టర్లు సమాజానికి ఎంతో విలువైన సేవలు అందిస్తారని, మానవతా దృక్పథంతో చేసే పవిత్రమైన వృత్తిలో డాక్టర్లు ఉండడం వారి అదృష్టమని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న డాక్టర్లు మంచి సేవలు అందిస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సేవలను ఇలాగే కొనసాగించడమే కాకుండా, మానవత్వాన్ని స్పృశించే విధంగా సేవలందిం చాలని కోరారు. భవిష్యత్తులో జిల్లా ప్రజలకు ఇంకా మంచి వైద్య సేవలు అందించి అందరి మన్ననలను పొందాల్సిందిగా ఆమె కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఇతర డాక్టర్లు ఉన్నారు.

# నేటి ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం

## అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి ,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీలు,ఎం ఎల్ సి లు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులు హాజరుకానున్న ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహిం చనున్న ఉదయాదిత్య భవన్ ను సందర్శించి డయాస్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా సమీక్ష సమావేశానికి ఆయా జిల్లాల వారీగా సమీక్షించే అంశాలపై నోట్స్ తయారీ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ , తదితర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు 6 కోట్ల రూపాయల వ్యయంతో టిటిడిసి వద్ద నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా అక్కడ అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని ఆమె ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి నూతన ఎస్ ఈ కార్యాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.బుధవారం (2.7.2025) నాటి మంత్రుల కార్యక్రమంలో భాగంగా మంత్రులు ఉదయం 8 గంటలకు నల్గొండ చేరుకుంటారని, ఉదయం 10:45 నిమిషాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఉన్న ఉదయాదిత్య భవన్ చేరుకొని అక్కడ నల్గొండ, సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించి అధికారులతో



సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. సమీక్ష అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు టీటీడీసీ వద్ద నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని, అనంతరం సాయంత్రం 4 గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారని ఆమె తెలిపారు .నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ బి.వెంకటేశ్వరరావు, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ ఫణిజా, గణేష్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పుణ్య,కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఇళ్ళు త్వరితగతిన పూర్తి చేయాలి

## కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన లబ్ధిదారులు ఇండ్లు త్వరగా నిర్మాణం చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం మహమ్మ దాబాద్ మండలం చిన్నాయిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 140 ఇండ్లు మంజూరు కాగా, 96 మార్కౌట్ చేసినట్లు, 43 ఇండ్లు బేస్మెంట్ వరకు,20 ఇండ్లు గోడల వరకు, 8 ఇండ్లు స్లాబ్ వరకు పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఇందిరమ్మ గృహ నిర్మాణం చేసుకున్న లబ్ధిదారురాలు లక్ష్మీతో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మించారు అని కలెక్టర్ అడిగారు. 400 చదరపు అడుగులలో నిర్మించినట్లు లబ్దిదారురాలు తెలిపారు. ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా? అని అడుగగా ఇప్పటివరకు 4 లక్షలు వచ్చాయని ఆమె కలెక్టర్ కు తెలిపారు ఇల్లు మొత్తం పూర్తి అయిన తర్వాత ఇంకో లక్ష రూ.లు వస్తాయని కలెక్టర్ తెలిపారు ఇల్లు మొత్తం పూర్తి కావడానికి ఎంత ఖర్చు అవుతుందని అని కలెక్టర్ అడుగగా 8 లక్షలు అవుతుందని లక్ష్మీ తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన లబ్ధిదారులు తొందరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ అన్నారు ఇంటి నిర్మాణంను అనుసరించి దశల వారీగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది అని లబ్ధిదారులకు తెలిపారు ఇంటి నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ఆన్లైన్ అప్ లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణం కు బిల్లుల చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం నిర్దేశించిన డిజైన్ ప్రకారం యూనిట్ కాస్ట్ లో గృహ నిర్మాణ శాఖ అధికారులు సూచించిన విధంగా ఇండ్లు నిర్మించుకోవాలని, ఎక్కువ ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. ఇసుక సరఫరా గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇసుక త్వరగా సరఫరా చేయాలని లబ్దిదారులు కలెక్టర్ ను కోరారు.ఇసుక సరఫరా కు ట్రాక్టర్ కిరాయి , లేబర్ చార్జిలు తగ్గించుకోవాలని యజమానులకు సూచించారు ఇందిరమ్మ లబ్దిదారులకు కావలసిన ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరు చేసిన లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ కమిటీ లు అవగాహన కలిగించాలని అన్నారు. తహశీల్దార్ కార్యాలయం ను తనిఖీ చేసిన కలెక్టర్మండల తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చెదరి కార్యాలయంలో వచ్చిన ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలోభూ సమస్యలు, ఆదాయ, కుల ధృవీకరణ, ఇతరత్రా సమస్యలపై కార్యాలయంలో ఇచ్చిన దరఖాస్తులు అధికారులు పరిశీలించి పరిష్కారం చేస్తారని, కార్యాలయం చుట్టూ తిరగవలసిన అవసరం లేదని తెలిపారు.జిల్లా కలెక్టర్ తో పాటు గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్,తహశీల్దార్ విద్యా సాగర్ రెడ్డి,ఎం.పి.డి. ఓ నరేందర్ రెడ్డి, మండల,గ్రామ అధికారులు ఉన్నారు.



# రామన్నపేట నియోజకవర్గ ఏర్పాటు చేయాలి

## - అఖిలపక్ష నాయకులు డిమాండ్




**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట నియోజకవర్గం ఏర్పడాలని మండల కేంద్రంలో మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ సాధన సమితి రెండవ సమావేశానికి రెబ్బసు రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గం 1952లో ఏర్పడిన నాటి నుంచి రామన్నపేట నియోజకవర్గంలో వలిగొండ, మోత్కూరు, ఆత్మకూరు, గుండాల మండలాలు ఉండేవి ఈ ప్రాంతాన్ని పరిపాలించిన నాయకుల్లో ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేలుగా మంత్రులుగా అయి, ఈ ప్రాంతానికి అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. రామన్నపేట మండల కేంద్రంలో నాడు అన్ని రకాల సౌకర్యాలు ఉండేవి, రామన్నపేట నియోజకవర్గం గొప్ప నాయకులు అభివృద్ధి పథంలో నడిపారు. రామన్నపేట నియోజకవర్గం 2009లో మన ప్రాంత నాయకులు ఢిల్లీ వరకు పోరాటం చేసిన మన పోరాటం ఒక పీడకల లాగా మనకు మెలిగింది. మన మండలంలో వివిధ పార్టీలకు సంబంధించిన గొప్ప పోరాట యోధులు, గొప్ప లీడర్లు ఉన్నారు. ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేసిన దురదృష్టం మనల్ని వెంటాడుతూ నియోజకవర్గం మన నుండి విడిపోయి నకిరేకల్ లో కలిసిన నాటి నుంచి రామన్నపేట నియోజకవర్గం కాస్త మండలం గా మారింది. ఆ తర్వాత 100 పడకలు కావలసిన హాస్పిటల్ రికార్డుల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా బోర్డులో మాత్రం ఏరియా హాస్పిటల్ గా కొనసాగుతున్నది రామన్నపేట మండలానికి రావలసిన రెవిన్యూ డివిజన్, డీఎస్పీ ఆఫీసు వివిధ రకాల ఆఫీసులు ఇతర ప్రాంతాలకు తరలిపోయినవి మన నాయకులు పోరాటం చేసిన అదృష్టం మనకు కలిసి రాలేదు. కానీ నేడు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నియోజకవర్గ పునర్విభజన కార్యక్రమం దేశ వ్యాప్తంగా కులకన సర్వే జరుగుతున్నది దీనికి అవకాశం 2026 డిసెంబర్ వరకు ఒక నివేదిక పంపాలని చిన్న అవకాశం ఉన్నందున ఈ ప్రాంత బిడ్డలుగా, ఈ ప్రాంత వాసులుగా నియోజకవర్గానికి కావలసిన అన్ని రకాల ఆఫీసులు కావాల్సినన్ని సౌకర్యాలు ఉన్నవి మన ప్రాంతవాసుల మందరం కలిసికట్టుగా పోరాటం చేసి రామన్నపేట నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కలిసి రామన్నపేట నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ముందుకు సాగలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్, బిజెపి రాష్ట్ర నాయకులు కన్నెకంటి వెంకటాచారి, బీజేవైఎం నాయకులు లక్ష్మణ్, టిపిసిసి రాష్ట్ర నాయకులు వనం చంద్రశేఖర్, రామన్నపేట పట్టణ అధ్యక్షులు జమీరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ గొలుసుల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్, టిడిపి నాయకులు పోషబోయిన మల్లేశం, రామన్నపేట పట్టణ టిడిపి అధ్యక్షులు రాములు, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్, మండల అధ్యక్షులు బందేల అశోక్, డిఎస్పి నాయకులు మల్లేశం, శేఖర్, కిరణ్ కుమార్, సిపిఐ జిల్లా కౌన్సిల్ ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ నాయకులు శ్రీరామోజు నరసింహాచారి, సిపిఎం నాయకులు ఎస్కె మన్సూర్, రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ తెలంగాణ ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్య, ప్రజా పోరాటాల సమితి మండల అధ్యక్షుడు వరి కప్పల గోపాల్, ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షులు నోముల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# డిఫాల్టర్ రైస్ మిల్లర్ల జాబితా సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ డా సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం డిఫాల్టర్ రైస్ మిల్స్, రేషన్ కార్డులు పంపిణీ ,భూభారతి దరఖాస్తు పరిష్కారం,వన మహోత్సవం ఏర్పాట్ల పై తహసిల్దార్లు, డిఎంసివిల్ సప్లయి , డిసిఎస్ఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి లు సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఉన్న డిఫాల్టర్ రైస్ మిల్లర్ల జాబితాను సిద్ధం చేయాలని,సంబంధిత మిల్లర్ల పై రీవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారంగా చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామసభలు, మీ సేవ కేంద్రాల ద్వారా స్వీకరించిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ వేగవంతం చేయాలని,రేషన్ కార్డుల్లో నెంబర్ యాడ్ చేయుట అంశాలపై పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.రేషన్ షాప్ ల ఖాళీల భర్తీ కై ప్రభుత్వనిబంధానల మేరకు ఖాళీలను భర్తీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు.రేషన్ కార్డు లబ్ధిదారులలో డెత్ కేసులు ఉన్నట్లయితే గ్రామపంచాయతీల నుండి నివేదికలు సేకరించి వాటిని పర్యవేక్షించి పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భూభారతి ధరకాస్తు పరిష్కారం పై సంబంధిత తాసిల్దార్లతో మాట్లాడుతూ వివిధ మండలాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణలో సేకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు పనులు వేగవంతం చేయాలని సంబంధిత తాహాసిల్దార్లను ఆదేశించారు.జిల్లాలో మహిళా శక్తి స్వయం సహాయక బృందాల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు కల్పించే ఉద్దేశ్యంతో మహిళా పెట్రోల్ బంక్ స్థాపనకు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని తహసిల్దారులను ఆదేశించారు.పీఎం కుసుమ ప్రాజెక్ట్ కింద సోలార్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విరివిగా మొక్కలు నాటేందుకు ఒక్కొక్క మండలానికి 5 ఎకరాల చొప్పున ప్రభుత్వ స్థలాన్ని సేకరించి గ్రీనరీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డీసిఎస్ఓ కిష్టయ్య,డి ఎం సివిల్ సప్లయ్ సంధ్యారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రైతులకు కంది విత్తనాలు అందజేత



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ మండల కేంద్రంలోనీ రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత పథకం లో భాగంగా కంది పండించే రైతులకు ప్రోత్సాహకంగా మరియు పప్పు ధాన్యాల విస్తరణ%శీ% పెంచటం కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కంది ల్ ఆర్ జి 52 అనే కంది రకానికి చెందిన చిరు సంచులను రైతులకు పంపిణీ చేశారు. రైతులకు సహాయ వ్యవసాయ సంచాలకులు బాబు నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, కవిత, స్వర్ణలత, రజిత పాల్గొన్నారు.

# బేడా బుడగ జంగాలకు అన్ని ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలి...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మంగళ వారం రోజు 1/7/2025 న రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో అట్లూరి లక్ష్మణ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి ని కలిసి బేడ బుడగ జంగాల సమస్యలు మరియు రాష్ట్రంలో బేడ బుడగ జంగాలకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత మరియు ప్రత్యేక కార్పొరేషన్ మరియు హైదరాబాదులో బేడ బుడగ జంగాల సంఘానికి స్థలం మరియు భవనం నిర్మాణం మరియు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో బేడ బుడగ జంగాల కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల విషయంపై కలిసి విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో పత్తి బసవ శివ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు పస్తం పరుశురాం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్‌లకు సన్మానం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

డాక్టర్స్ డే ను పురస్కరించుకొని బీసీ కులాల ఫెడరేషన్ తో పాటు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు తిరుమలగిరి పట్టణానికి చెందిన పలువురు డాక్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ కులాల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వై నవీన్ మాట్లాడుతూ వైద్య రంగంలో డాక్టర్ల పాత్ర ఎంతో అమోఘ మైందని అన్నారు. సమాజ సేవలో డాక్టర్లు చేస్తున్న కృషి మరువలేదే అన్నారు. ఒక రోగికి ప్రాణం పోయాలంటే డాక్టర్ పాత్ర ఎంతో ముఖ్యమని వారి వైద్య సేవలను గుర్తించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా డాక్టర్లు రామచంద్ర గౌడ్ మురళీధర్ విజయేందర్ సుందర్ ఆలేటి శంకర్ చంద్రారెడ్డి సురేష్ తను ఘనంగా సన్మానించారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవము

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మంగళ వారం రోజు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు హైదరాబాదు డాక్టర్స్ ఫోరం సంయుక్తంగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలోని ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్ విభాగపు కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.సి.రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య బి.జె . రావు మరియు డాక్టర్ రవి ఆండ్ర్యూస్, అపోలో హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగాధిపతులు హాజరై మాట్లాడుతూ " మన దేశంలో 1991జూలై 1వ తేదీ నుండి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం బి.సి. రాయ్ జన్మదినాన్ని ఒక ప్రత్యేకమైన నినాదంతో వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం నినాదం 'ముసుగు ధరించి సంరక్షకులను కాపాడండి.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజల జీవితాలకు మరియు సమాజాలకు వైద్యులు చేసే అమూల్యమైన సేవలను గుర్తించి కృతజ్ఞతలు చెప్పడం మరియు గౌరవించడం. డాక్టర్ బి. సి. రాయ్ లండన్ లో రెండున్నర సంవత్సరాలలోనే ఎం ఆర్ సి పి, ఎఫ్ ఆర్ సి పూర్తి చేసిన అత్యంత ప్రతిభావంతుడైన లబ్ధప్రతిష్టులైన వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతూ ఉంది"లి అని తెలిపారు. "వైద్యులను మన దేశంలో బివైద్యో నారాయణో హరిః అని అంటాము" అని తెలిపారు. " డబ్ల్యు హెచ్ ఓ ద్వారా వైద్యశాస్త్రంలో అనేక పరిశోధనలు జరిపి సమాజంలో ఉత్పన్నమవుతున్న వ్యాధులకు చికిత్సలను కనుగొనడం జరిగింది. ఇంకా మరిన్ని పరిశోధనలు జరుగవలసిన అవసరం కూడా ఉంది. వైద్య సంబంధిత ఖర్చులు బీద, మధ్యతరగతి వారు భరించలేని స్థితిలో ఉన్నాయి అని అన్నారు. "ప్రస్తుతం మనదేశంలో డాక్టరు, పేషంటుల నిష్పత్తి 1:834 గా ఉంది. జనరల్ ఫిజీషియన్ల కొరత అధికంగా ఉంది. జనరల్ ఫిజీషియన్ అందరికి అందుబాటులో ఉండే వ్యక్తి మరియు పేషంటు యొక్క స్థితిగతులు, ఆరోగ్య సంబంధ విషయాలు అతడికి ఎక్కువగా అవగాహన ఉంటుంది. వారు అందుబాటులో లేకపోవడంతో సాధారణ వ్యాధులకు కూడా స్పెషలిస్టులను సంప్రదించవలసి వస్తుంది. ఫలితంగా ఎక్కువ సమయం వేచి ఉండటం, దాంతో వైద్య ఖర్చులు పెరగడంతో పాటు నివారించగల వ్యాధులు కూడా ప్రాణాంతక పరిస్థితులుగా మారడం జరుగుతుంది. ఒకప్పుడు జనరల్ ఫిజీషియన్ పేషంటు యొక్క రక్షణలో మొదటి వరుసలో ఉండేవాడు. ప్రస్తుత కాలంలో కనుమరుగవుతున్నాడు. ఆధునిక ఆరోగ్య సంరక్షణ ఒక వ్యాపార రంగంగా మారింది. కావున ప్రభుత్వం వారు జనరల్ ఫిజీషియన్ల




వైద్యుడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు ప్రజలకు వైద్య సేవలు అందించాడు. ఆయన మెడికల్ కళాశాల ఆచార్యునిగా, శాసనసభ్యునిగా, కలకత్తా నగర మేయరుగా, కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా14 సంవత్సరములు పనిచేస్తూ కూడా వైద్యసేవలు అందించారు. వారి పదవీకాలంలో దుర్గాపూర్, బిధాన్ నగర్, అశోక్ నగర్, హాబ్రా నగరాలకు ఆయనే పునాది వేశాడు. ఆయన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లకు అధ్యక్షునిగా పనిచేశారు. అలాగే మెడికల్ జర్నల్స్ కు సంపాదకునిగా కూడా పనిచేశారు. కలకత్తా నగరంలో మరియు వెస్ట్ బెంగాల్ లోని అనేక ప్రాంతాలలో పరిశ్రమలు, వైద్య కళాశాలల ఏర్పాటుకు తన వంతు సహకారాన్ని అందించారు. ముఖ్యంగా కలకత్తా నగరంలో పిల్లలకు, మహిళలకు, క్యాన్సర్ పేషంట్లకు ప్రత్యేక హాస్పిటళ్ళను ఏర్పాటు చేయించారు. నర్సింగ్ శిక్షణ కళాశాలలను ఏర్పాటు చేశారు. ఆయన వైద్యరంగంలో ఎన్నో మార్పులు చేయించారు. ఆయన సమాజానికి అందించిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్ని అందచేయడంతో పాటు వారి పేరు మీద జాతీయస్థాయిలో అనేక రంగాలలో సంఖ్యను పెంచే ఏర్పాటు చేయాలి. అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు మరిన్ని పరిశోధనలు చేసి వైద్య ఖర్చులు తగ్గించడంతో పాటు పేద, మధ్యతరగతి వారికి మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలి అని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య సంరక్షణపై అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి చుట్టు ప్రక్కల గల వివిధ ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్స్ లో పనిచేస్తున్న 35 మంది వైద్యులకు డాక్టర్ బి. సి. రాయ్ పురస్కారాలు. ( శాలువ, జ్ఞాపిక, పగిడి ) అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం షేక్ హమీద్ పటేల్ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దివేష్ నిగమ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కెప్టెన్ రవీంద్రకుమార్, ప్రొఫెసర్ చక్రవర్తి, డాక్టర్ రాజేష్ రెడ్డి (సిటిజన్ హాస్పిటల్), యూనివర్శిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, వివిధ హాస్పిటల్స్ ప్రతినిధులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విజయలక్ష్మి, జనార్ధన్, సి హెచ్. వెంకటేశ్వరరావు, జి. వి. రావు, శివరామకృష్ణ, బాలరాజు, ఉమా చంద్రశేఖర్, వాణి సాంబశివరావు, ఎల్. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జులై 9న దేశా వ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి



**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిది :**

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు, మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం ఎంఈఓ హిర్యానాయక్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన కార్మికులు 25 సంవత్సరాలుగా ఈ పథకంలో పనిచేస్తున్నప్పటికీ కార్మికులకు కనీస వేతనం పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు భద్రత బెనిఫిట్ వంటివి ప్రభుత్వము కల్పించడం లేదు. కాబట్టి వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 10,000 వేతనం ఇస్తానని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా సమస్యలను నెరవేర్చడం లేదు.మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలులకు అక్షయపాత్రకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి మా పథకాన్ని నీరు కరుస్తున్నారు. కాబట్టి మా సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో కార్మికులంతా ఏకం చేసి పోంటాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. జూలై 9 జరిగే దేశా వ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలి స్కూల్లో వంట బందు పెట్టి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఇవ్వడం జరిగింది , ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశా మండల కన్వీనర్ సిహెచ్ బుగ్గరాములు, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు జి బాలామణి, భవన నిర్మాణ రంగం నాయకులు వి సంతోష్ కుమార్, మధ్యాహ్న భోజన కార్మికులు సుఖమ, రాధ, పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్లాపూర్ మెట్టు, మంచాల పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ సయ్యద్ అహ్మద్ అబ్బాస్ పదవి విరమణ కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

మంచాల, అబ్దుల్లాపూర్ మెట్టు పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ డిఈఈ సయ్యద్ అహ్మద్ అబ్బాస్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని, వారిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సయ్యద్ అహ్మద్ అబ్బాస్ ఇబ్రహీంపట్నం డివిజన్లో గత 11 సంవత్సరాల నుంచి వారి సేవలు అందించడం జరిగింది, వారి ఆయంలో మన డివిజన్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి, ఈ అబివృద్ధికి ఎనలేని కృషి చేసి, ఈ ప్రాంత ప్రజల, ప్రజాప్రతినిధుల యొక్క మన్ననలు పొదరాని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి, ప్రేమాకర్ రెడ్డి, గుండమోని జయమ్మ మల్లేష్, చీమల జంగయ్య యాదవ్, రమాకాంత్ రెడ్డి, వీరేశం గౌడ్, కావలి శ్రీనివాస్, పేర్క మూర్తి, పల్లాటి జయానంద్, శ్రీనివాస్ గౌడ్, మొతిరాం నాయక్, శ్రీనివాస్ నాయక్, శ్రీధర్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్లు జెనిగే వెంకటేష్, పంది రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుపుల రాజు, కారింగ్ జంగయ్య, ఎం ఆర్ ఆర్ ప్రెసిడెంట్ మంథని శివ యాదవ్. బురుగు ఐలయ్య, గుడ్డిమల్ల చంద్రయ్య, చీమల శంకర్ యాదవ్. ఎన్నిదుల సురేష్ . చెరుకు నరసింహా, బత్తుల రవీందర్, ఎండీ. అష్రఫ్, ఆమంచ జగన్, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులులి తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# జూలై 9 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

### -నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి
### -సమ్మె కరపత్రం విడుదల చేస్తున్న కార్మికులు




**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో సమ్మె కరపత్రాలను సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం విడుదల చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ 2025 జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో మండలంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొంటున్నారని తెలిపారు. శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదనీ విమర్శించారు. ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)సి, ఆర్టికల్ 21, 24, 39(డి)కి విర్దుమైనవనీ అన్నారు. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందనీ, కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతు, సమ్మె హక్కుకు సైతం కోల్పోతారని మండిపడ్డారు. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారనీ కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందన్నారు నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ, అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు మరియు స్కీమ్ వర్కర్లతో సహా కార్మికులందరికీ జాతీయ స్థాయిలో కనీస వేతనం నెలకు రూ.26000/-గా నిర్ణయించాలనీ డిమాండ్ చేశారు. ఔట్సోర్స్, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటిస్లు, ట్రైనీలు వంటి రూపాలలో వివిధ పథకాల క్రింద పనిచేస్తున్న కార్మికులు ఎవరినీ క్యాజువలైన్ చేయరాదనీ, కాంట్రాక్ట్ కార్మికులకు సమానమైన పనికి సమాన వేతనం అమలు చేయాలనీ, నెలకు కనీస పెన్షన్ రూ.9000/- ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులు మరియు వ్యవసాయ కార్మికులతో సహా అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించి, ఎన్పిఎస్ మరియు యుపిఎస్ ను రద్దు చేయాలనీ, బోనస్, ప్రావిడెంట్ ఫండ్ యొక్క చెల్లింపు మరియు అర్హతపై అన్ని సీలింగ్ లను తొలగించి గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని, విద్యుత్ (సవరణ) బిల్లు 2022ను ఉపసంహరించుకోవానీ, విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలనీ డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు 2025 జూన్ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ %వా%. లక్ష్మీ కవివిధ రంగాల కార్మికులు బాలమణి, షాహిన్ సుల్తానా, లావణ్య, లక్ష్మీ, బాలరాజు, ఎల్లం, రవి, స్వామి, నర్సింలు, కిష్టయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో హమాలి కార్మికుడు మృతి




**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలంలో ని ఐనాపూర్ గ్రామంలో హమాలీ కార్మికుడు కనుగుల సత్తయ్య 46సం అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి మృతి దేహానికి సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, మండల కార్యదర్శి తాడూరి రవీందర్, మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, ఉలంపల్లి సాయిలు, పార్టీ సభ్యులు ఆరుట్ల రవీందర్, కర్రోల ఎల్లయ్య, సున్నం యాదగిరి, గొరెమియ, హమాలీ కార్మికులు దండు రవి, కిష్టయ్య, కిషన్, తేలునర్సింలు, హమాలీ కార్మికులు అందరు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సంగీత పరికరాలు అందజేత



### - మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో మంగళవారం రోజున సంగీత పరికరాలను మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో తో పాటు సంగీత విద్య కూడా చాలా అవసరం అన్నారు. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద జడ్.పి.హెచ్.ఎస్ రాయపోల్ పాఠశాల ఎంపిక కావడం జరిగింది అన్నారు. సంగీత విద్యను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# బీటీ రోడ్డు ఏర్పాటుతో తురకగూడెం గ్రామస్తుల ఆనందోత్సవాలు

### -మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం తుర్కగూడెం గ్రామంలో ఎన్నికల్లో హామీ ని నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ తురకగూడెం నుండి కిష్టాపురానికి బీటి రోడ్డు 1.8 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కొమ్ము ప్రసాద్. గ్రామ ప్రజలు పాలాభిషేకం తో సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్స్ పంచుకున్నారు.





# చేర్యాల ఫోటోగ్రాఫర్ల నూతన కమిటీ ఎన్నిక

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చేర్యాల పట్టణ స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద గౌరవ అధ్యక్షులు గుడాల రాజు, కర్క చంద్రారెడ్డి అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో అధ్యక్షులుగా లింగంపల్లి బాబు, ఉపాధ్యక్షులుగా వల్లూరి విజయ్, కోశాధికారి యాట హరిబాబు, కార్యదర్శి మెడబోయిన



రాజు, సహాయ కార్యదర్శి తోట సురేష్, కార్యవర్గ సభ్యులు తాడూరు విష్ణు, మాదాస్ నర్సింగరావు, భూమిగారి రాజేష్, ఆకుల రాజు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపెద్ది లింగం, ఇప్పకాయల పవన్, కోయినేని శ్రీనివాస్, భాస్కర్, కూరపాటి మధు, తాడెం యాదగిరి, అంబదాసు తదితరులు ఉన్నారు.

# బాగా చదువుకొని మంచి పేరు తేవాలి.....

## ముఖ్యమంత్రి రాక సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన....

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....



**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి :**

తిరుమలగిరిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మంగళవారం తిరుమలగిరి లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభాస్థలి పరిశీలనలో భాగంగా వచ్చిన జిల్లా కలెక్టర్ తేజస్ , జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. బాలుర రేషన్షియల్ స్కూలు నందు పదవ తరగతి క్లాసును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలని ముందు ప్రణాళికతో అభ్యసించాలని లక్ష్యాన్ని చేరుకునే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అందరూ బాగా చదువుకొని జిల్లాకు మంచి పేరు తేవాలని వచ్చే పదవ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమానం అందజేస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నేను ఎస్పీ ఇద్దరం గ్రామస్థాయి నుండి చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నామని కలెక్టర్ తెలిపారు. బాగా చదువుకొని మంచి ఉద్యోగాలలో స్థిరపడితే మాకు ఆనందంగా ఉంటుందని తెలిపారు. అనంతరం పట్టణంలోని బహిరంగ సభ కొరకు సభాస్థలని పరిశీలించారు. ఈనెల 14వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున మున్సిపల్ పరిధిలోని మాలిపురంలో స్థలాన్ని పరిశీలించారు, అక్కడనుండి తాసిల్దార్ కార్యాలయం పక్కన గల స్థలాన్ని వారు పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కొరకు అందరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, డి ఆర్ డి ఓ వివి అప్పారావు, ఆర్డి ఓ వేణు మాధవు , ఎంపీడీవో లాజర్, తాసిల్దార్ హరిప్రసాద్ , డిఎస్పి ప్రసన్న కుమార్, సీఐ నాగేశ్వరరావు, ఎస్సై వెంకటేశ్వర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ హితం కోరేవారు వైద్యులు: జిల్లా కలెక్టర్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**




సమాజ హితం కోరే వైద్యులను గౌరవించడం ధర్మమని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం డాక్టర్స్ డే పురస్కరించుకొని... ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనగామ బ్రాంచ్ ఆధ్వర్యంలో... డాక్టర్ బాలాజీ అధ్యక్షతన నిర్వహించిన రక్తదాన శిబిరంలో... కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... త్యాగానికి ప్రతీకలని రక్త దాన శిబిరం ఏర్పాటు చేసిన... ఐ ఎం ఏ, కెమిస్ట్స్ లను అభినందించారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో ఐ ఎమ్ ఎ సహకరించాలని కోరారు. రక్త దాతలకు కలెక్టర్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. తొలుత స్వాగతం తెలిపిన సీనియర్ డాక్టర్ డి లవకుమార్ రెడ్డి డాక్టర్ బి సి రాయ్ గురించి ప్రస్తావిస్తూ డాక్టర్స్ డే విశిష్టతను గురించి వివరించారు. జిల్లా వైద్యాధికారి డా. మల్లికార్జున్ రావు మాట్లాడుతూ ఐ ఎం ఏ వైద్యుల సహనశీలత సౌజన్య గుణాలను అభినందించారు. ప్రభుత్వ కార్యక్రమాలను సఫలం చేయడంలో వైద్యులు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా శిబిరంలో 56 మంది రక్తదానం చేసినట్లు రక్త నిధి వైద్యాధికారి డా పి. కరుణాకర్ రాజు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల చీఫ్ పాథాలజిస్ట్ డా అన్వర్, డా. ఏ. శ్రీనివాస్, పుర ప్రముఖులు కన్న పరశు రాములు, డా. కల్నల్ మాచర్ల బిక్షపతి, క్రిష్ణ జీవన్ బజాజ్, కెమిస్ట్స్ అసోసియేషన్ దేవరాజ్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డా సీహెచ్. రాజమౌళి, కెమిస్ట్స్ కార్యదర్శి క్రిష్ణ, దోర్నాల వెంకటేశ్వర్లు, డా . కనకరాజు, డా. వెంకటాచలం, డా. ప్రదీప్, డా. సృజన్, డా . స్వప్నా రాథోడ్, డా . రజినీ, డా. మౌనిక, డా . అనూష, డా. ప్రీతీ దయాళ్, డా . స్వప్న ఐ ఎం ఏ కార్యదర్శి డా. పాల్గొన్నారు.



# మచ్చ లేని ఉద్యోగిగా పదవీ విరమణ చేయడం అభినందనీయం...!

## టి ఐ త్రి గా పదవీ విరమణ చేసిన ముస్త్యాల ముత్తయ్య...!!



**జనగామ/ దేవరుప్పుల, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ ఉద్యోగంలో పని చేసి..మచ్చ లేని ఉద్యోగిగా పదవీ విరమణ చేయడం విశేషమని... అలాంటి వారి కోవకు చెందిన వారు జనగామ ఆర్ టి సి డిపో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ త్రి ముస్త్యాల ముత్తయ్య అభినందనీయుడని...పలువురు వక్తలు కొనియాడారు. జూన్ 30న పదవీ విరమణ చేసిన ముస్త్యాల ముత్తయ్య.. మరో నలుగురు ఉద్యోగుల అభినందన సభ డిపో ఆవరణలో... మేనేజర్ స్వాతి అధ్యక్షతన జరుగగా మరుసటి రోజు జూలై 1 న ముత్తయ్య జన్మస్థలం కోలుకొండలో... గ్రామ ప్రముఖులు డా. పాము నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముత్తయ్యను సన్మానించారు. కోలుకొండ గ్రామానికి చెందిన గీతా కార్మికుడు ముస్త్యాల మల్లమ్మ – సోమయ్య దంపతులకు జన్మించిన ముత్తయ్య కోలుకొండ జనగామలో విద్యాభ్యాసం పూర్తి చేసారు. 1987లో జనగామ డిపోలో కండక్టర్ గా ఉద్యోగ ప్రస్థానం మొదలై ఇదే డిపోలో టి ఐ త్రి గా పదవీ విరమణ చేశారు. డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతూ... ముత్తయ్య తో పాటు పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కండక్టర్ రామేశ్వర చారి, ఏ డీసీ– టి. బి. ఎస్ రెడ్డి, ఎం సి – మురళీ క్రిష్ణ, డ్రైవర్ టి. వి. ఎన్. రెడ్డి ల ప్రతిభా పాటవాలను అభినందిస్తు ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రవాణా శాఖ అధికారి జి. శ్రీనివాసు ఉద్యోగులను శాలువాలతో సత్కరించి... అభినందించారు. బంధు మిత్రులు అనేక మంది పాల్గొని... ఘనంగా సన్మానించారు. ముత్తయ్య కుమారుడు సంతోష్ రూపొందించిన పాటను కళాకారుడు గట్టగల్ల సంజీవ గానం చేశారు.

# చేగువేరా భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు బియ్యం నిత్యవసరాలు పంపిణీ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు సుబ్లేడు గ్రామలలో చేగువేరా భూపతి ఫౌండేషన్ చైర్మన్ జి చంద్రశేఖర్ ద్వారా ఆకలితో అలమటిస్తున్న 12 మంది నిరుపేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది.. ఇప్పటి వరకు ఇలాంటి నిరుపేద కుటుంబాలక 695 మందికి సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ చావా వెంకటేశ్వర్లు లేక్చరర్స్ హైస్కూల్ జ్యోతి గ్రామ మాజీ సర్పంచ్ అంగడి వీరయ్య రైతులు మహిళలు యువకులు సీబీఎఫ్ బృందం ఘంటా భీమయ్య సింగర్ కొమ్ము రమేష్ అజిత గోపోజు సుధాకర్ జి రాధిక గంట రవి గుగ్గిళ్ళ భూపతి రావు హరిత శ్రీ తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ దరఖాస్తుల పరిశీలనను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

**తిరుమలగిరి/ నాగారం, అక్షిత ప్రతినిధి:**



లక్ష్మాపురంలో జరుగుతున్న అర్జీల పరిశీలన ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ మంగళవారం సూర్యాపేట జిల్లాలోని నాగారం మండలం లక్ష్మాపురం గ్రామం లో రెవెన్యూ అధికారులు జరుగుతున్న దరఖాస్తుల పరిశీలనను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఆర్జీ పరిశీలన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న రెవెన్యూ రికార్డులను పరి కలెక్టర్ స్వయంగా పరిశీలించారు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న రైతులు పరిశీలనకు వచ్చిన రెవెన్యూ అధికారులకు తమ పూర్తి సహకారం అందించాలని సమస్యకు సంబంధించిన ఆధారాలు దస్తావేజులు తప్పక అధికారులు చూపించాలని కలెక్టర్ పేర్కొన్నారు . లక్ష్మాపురం గ్రామంలోని రైతు పొదిల ప్రవీణ్ కుమార్ భూభారతి కార్యక్రమంలో భాగంగా జరిగిన రెవెన్యూ సదస్సులో చేసిన దరఖాస్తును పరిశీలనకు వచ్చిన నాగారం మండలం రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి దానికి సంబంధించిన భూ వివరాలు దస్తావేజులను పరిశీలించారు. గత ప్రభుత్వంలో ధరణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ఇంతవరకు పట్టా పుస్తకంలో ఎక్కలేదని తెలిపారు. గ్రామంలోని సర్వే నెంబర్ 63 లో 1:18 గుంటల భూమి పాసుపుస్తకం లో నమోదు కాలేదని దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిశీలనకు అధికారులు వచ్చినందుకు రైతు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతిలో రైతులు పెట్టుకున్న ప్రతి అర్జీని తప్పక పరిశీలించాలని రైతులు రెవెన్యూ అధికారులకు పూర్తిగా సహకరించాలని తమ వద్ద ఉన్న ఆధారాలను దసరాలను అధికారులకు చూపించి వెంటనే సమస్యను పరిష్కరించుకునే విధంగా తోడ్పడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరి ప్రసాద్, కిషోర్ శర్మ, డిప్యూటీ తాసిల్దార్ షఫీ మహమ్మద్, సర్వేయర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో చిన్నారులు వైద్యులైన వేళ




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు వైద్యుల వేషధారణలో పలు రకాల వైద్య సేవలు అందిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. వైద్యశాలలో డాక్టర్లు నిర్వహించే వివిధ రకాల వైద్య పరీక్షల నమునాలను చిన్నారులు ప్రదర్శించారు. థర్మా మీటర్ తో జ్వరం పరీక్షించడం ముక్కు చెవులను నాడీని పరీక్షించి వైద్య సలహాలు ఇవ్వడం ఆపరేషన్ థియేటర్లో వైద్యులు నిర్వహించే నమూనా పరీక్షలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ వైద్యులు ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను రక్షిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో తాము ఇబ్బందులు పడుతూనే వేలాదిమంది రోగులను రక్షించి ప్రాణదాతలయ్యారని తెలిపారు. మనదేశ ప్రాచీన చరిత్రలో ప్రముఖ ఆయుర్వేద నిపుణులు ధన్వంతరి మొదలుకొని ప్రస్తుతం అత్యాధునిక వైద్యుల వరకు మన దేశ వైద్య కీర్తిని చాటి చెప్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారంతోనే లంబాడీల సమస్యలు సమస్తం పరిష్కారం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



రాజ్యాధికారంతోనే లంబాడీల సమస్యలు సమస్తము పరిష్కారం చెందుతాయని ఆ దిశగా లంబాడీలు ముందుకు సంఘటితంగా కదలాలని లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి ( ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి లు పిలుపునిచ్చారు. ఎల్ హెచ్పిఎస్ ఆవిర్భవించి 28 వసంతాలు పూర్తి చేసుకొని 29వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా జరిగిన సంఘం ఆవిర్భావ సభలో ప్రసంగించారు. భావ సారూప్యత పార్టీలు సంఘాలతో ఐక్య కార్యాచరణకు సిద్ధం కావాలన్నారు. తొలుత రోడ్లు భవనాల అతిథిగృహం సమీపంలో గల పూలే చౌక్ లో పూలే దంపతుల విగ్రహాల తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవాలాల్ మహారాజ్ ను నాయక్ మారోజు వీరన్న చిత్రపటాలకు ఎల్ హెచ్పిఎస్ గౌరవ సలహాదారుడు భూక్య రాంబాబు నాయక్ వీర నారీమణుల ఆశయ సాధన సమితి అడ్వైజర్ బానోతు తారా దేవి లు సంఘం జెండాను ఆవిష్కరించగా భద్రాద్రి కొత్తగూడెం ఎల్ హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కేశవ నాయక్ ఖమ్మం ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మోహన్ నాయక్ కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీ ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ నుండి పాత బస్టాండ్ మీదుగా తిరిగి గెస్ట్ హౌస్ కు చేరుకుంది. ఈ సందర్భంగా ఎల్ హెచ్పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గూగులోతు రవీందర్ నాయక్ అధ్యక్షత జరిగిన సభలో వారు మాట్లాడారు. బహుజన ఉద్యమ నిర్మాత మారోజు వీరన్న సూచనల మేరకు 1997 జూలై 1న ఆవిర్భవించిన లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి తన 28 ఏళ్ల ప్రస్థానంలో తండాలను గ్రామ పంచాయితీలుగా డిమాండ్ ను సాధించుకుందని తెలిపారు. ఇదే విధమైన స్పూర్తితో మరి కొన్ని హక్కుల సాధనకు మాత్రమే పరిమితం కాకుండా సమస్త డిమాండ్ల పరిష్కారం కోసం ఎస్సీ బీసీ ముస్లిం మైనార్టీలతో కలసి రాజ్యాధికార దిశగా ప్రణాళికబద్ధంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ సీఐ పుల్లూరు నాగయ్య లీగల్ సేల్ ధరావత్ వీరన్న బహుజన జేఏసీ నాయకులు నాగేశ్వరరావు సంజీవరావు రవి కార్మిక నాయకులు సంజీవరావు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అఖిల్ లు మాట్లాడుతూ ఉద్యమాలు పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని లంబాడీలు భవిష్యత్తు ఉద్యమాలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని లేనిపక్షంలో అణగారిన వర్గాల అస్తిత్వాలు ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు భూక్య జ్యోతి బాయి బానోతు త్రివేణి సరోజని ప్రమీల లతా ఝాన్సీ రేణుక లలిత స్పందన కవిత శ్రీదేవి సుభద్ర నాగేంద్ర నాయక్ దుర్గ భవాని లక్ష్మి విజయ ఎల్ హెచ్పిఎస్ నాయకులు నాగేంద్ర నాయక్ కృష్ణా నాయక్ మురళి నాయక్ రాము నాయక్ రవి నాయక్ కిషన్ నాయక్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.



# భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్రావు

**హర్ష వ్యక్తం చేస్తున్న కోదాడ బిజెపి శ్రేణులు నూనె సులోచన కనగాల నారాయణ**

కోదాడ అక్షిత ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్ రా%శీ% చందర్రావు ని నియమించటం పట్ల వారిని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కోదాడ పట్టణానికి చెందిన కోదాడ అసెంబ్లీ రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ జిల్లా నాయకులు మన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శాలువా బొకేలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ ప్రాంత వాసి నియోజకవర్గ ముద్దుబిడ్డ రామ్ చంద్ర రావు కి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నియమించడం ఎంతో సంతోషంగా ఉందని హర్ష వ్యక్తం చేశారు రామచంద్రరావు ఏబీవీపీ బిజెపిలో సుదీర్ఘంగా నిబద్ధతతో పార్టీకి అనుగుణంగా పార్టీ అభివృద్ధికి సేవ చేశారని దానికి అనుగుణంగా ఈరోజు రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం గర్వకారణంగా ఉందని అన్నారు అదేవిధంగా కోదాడ పట్టణ బిజెపి అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్ మాజీ అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు తో పాటు పలువురు బిజెపి శ్రేణులు నాయకులు పార్టీ కార్యకర్తలు హర్ష వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బీరువా బహూకరించిన సోమేశ్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రముఖ వ్యాపారవేత్త మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేష్ మంగళవారం నాడు బీరువాతో పాటు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కు అందజేశారు ఈ సందర్భంగా సోమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిరుపేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నందున తన వంతుగా కళాశాల అభివృద్ధిలో భాగంగా సహాయాన్ని అందించాన ని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో పక్కాగా పారిశుద్ధ్య నిర్వహణ...!

## భూగర్భ జలాల పెంపుకు చర్యలు...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా లోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుందని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యక్రమం కింద.. మంగళవారం తమిళనాడు నుండి సర్పంచ్, బ్లాక్ ప్రెసిడెంట్, అధికారులు జిల్లాకి క్షేత్రస్థాయి పరిశీలన కై రాగా...వారిని లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి డిపోట్ స్వరూప తీసుకెళ్లి... తడి పొడి చెత్త,పారిశుధ్య నిర్వహణ, నర్సరీ లో మొక్కల పెంపకం... జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారుఅనంతరం జడ్పీ కార్యాలయానికి వచ్చిన తమిళనాడు బృందం తో...జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లోని ప్రతీ గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ, తడి పొడి చెత్త నిర్వహణ ద్వారా వస్తున్న ఆదాయం, నర్సరీలో మొక్కల పెంపకం విధానం, భూగర్భ జలాల పెంచేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం, తద్వారా పెరిగిన ఆయకట్టు, పంటల సాగు, పక్కాగా శానిటేషన్ నిర్వహణ వల్ల సీజనల్ వ్యాధులను అరికడుతున్న తీరును సర్పంచ్ బృందానికి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ మాధురి షా, డిపిఓ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల విద్యా దోపిడీని అరికట్టాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లాలోని పలు ప్రైవేటు స్కూల్ లో విద్యార్థుల తల్లిదండ్రులను అధిక ఫీజు వసూలు చేస్తున్న యాజమాన్యం విద్యార్థులు చదివే ప్రైవేటు పాఠశాలలోనే విద్యార్థులకు బుక్స్ స్కూల్ యూనిఫామ్ షూస్ చివరికి సాక్స్ లో తో సహా అమ్మడం జరుగుతుందని ప్రైవేట్ స్కూలు యాజమాన్యం నిర్ణయించిన ధరకే అమ్మడం విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలకు మేము బయట బుక్స్ కొనుక్కుంటాము స్కూల్ డ్రెస్సు బయట కుట్టిస్తాము అని మొరపెట్టుకున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలు మొండిగా వైఖరిస్తున్న వైనం మధ్యతరగతి కుటుంబాలు తాము ఉన్నత చదువు చదువుకోలేదు తమ పిల్లలకైనా ప్రైవేట్ స్కూల్లో చదివిస్తే ప్రయోజకులవుతారని స్కూలుకు పంపితే ఇక్కడేమో ముక్కు పిండి మరి ఫీజులు వసూలు చేస్తూ పిల్లల తల్లిదండ్రులను నానా ఇబ్బందులకు గురి చేస్తూ మనోవేదనకు పాల్పడుతున్నారని, ప్రవేట్ స్కూల్ నడిపే యాజమాన్యాలు విద్యార్థులకు స్కూల్లో ఏలాంటి బుక్స్ గాని స్కూల్ యూనిఫామ్ గానీ విక్రయించ వద్దు అని ప్రభుత్వం చెప్పిన పెడచెవిన పెట్టిన ప్రైవేట్ స్కూలు యాజమాన్యం ప్రభుత్వం అధికారులు ఇకనైనా మేలుకొని ఉ విచారణ చేపట్టి ప్రైవేటు స్కూలు యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటూ అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చు

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## -ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు

## -వైద్య రంగంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సంయుక్తంగా కృషి చేయాలి

## -జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చని అనారోగ్యంతో ఉంటే అదే పెద్ద సమస్యగా తయారు అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పవిత్రమైన వైద్య వృత్తి చేస్తూ నేడు మనం వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు.చిన్నతనం నుంచి చాలా మంది పిల్లలకు డాక్టర్ కావాలని ఆశ ఉంటుందని అన్నారు.మనకు ఆరోగ్యం బాగుంటే బయట వంద సమస్యలు కనిపిస్తాయని, అదే అనారోగ్యంగా ఉంటే ఆ ఒక్కటే పెద్ద సమస్య అవుతుందని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటే కనపడే బయటి వంద సమస్యలను కూడా మనం పరిష్కరించు కోవచ్చని అన్నారు.ఆరోగ్యంగా లేకుం డా ఎన్ని ఆస్తులు ఉన్నా వృధా మాత్రమేనని అన్నారు. అటువంటి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో వైద్యులు తీవ్రమైన ఒత్తిడిలో సైతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కలెక్టర్ ప్రశ ంసించారు .ప్రమాదం లేదా అనారోగ్యం సంభవించిన సమయం లో ఆ దేవుడి రూపంలో వైద్యుడు మనకి నయం చేసి పునర్జన్మ కల్పి స్తారని అన్నారు.రోగుల పట్ల మరింత మానవతా దృక్పథంతో మనమంతా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా యంత్రాంగం నుంచి వైద్యులకు వంద శాతం అవసరమైన మద్దతు అందిస్తామని ప్రతి ఒక్కరూ సంయుక్తంగా పనిచేసి ఖమ్మం జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని పేదలందరికీ మంచి వైద్యం అందాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వైద్యులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి సీనియర్ వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసినప్పటికీ 24 గంటల పాటు రోగులకు మెరుగైన చికిత్స అందించాలని తపించేవారని ఆ స్ఫూర్తితో మనమంతా పనిచేయాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో వైద్యులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. సాధారణ ప్రసవాలు పెంచుతూ సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రస్తుతం కృషి చేస్తున్నామని అన్నారు. టీబీ నియంత్రణలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు లభించిందని అన్నారు.ఆరోగ్యమే మహా భాగ్యమని కలెక్టర్ అధ్యక్షతన ఖమ్మం జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు కూడా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కరోనా వరదల సమయంలో ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లోని వైద్యులు కలిసి అద్భుతంగా పనిచేశారని అన్నారు. వ్యాధిని ట్రీట్ చేయడం కంటే వ్యాధి రాకుండా నివారించడం చాలా ఉత్తమమని అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ వైద్యులు డాక్టర్ కృపా ఉష శ్రీ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నారాయణ రావు సెక్రటరీ జగదీష్ డాక్టర్ లు డాక్టర్ బి శ్రీనివాస్ రావు చందు నాయక్ వెంకటరమణ బెజవాడ సైదులు బింధు శ్రీరామారావు మోతియా తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ రమేష్ కోశాధికారి డాక్టర్ రత్న మనోహర్ సంబంధిత పిహెచ్సియూపీఎస్సీ వైద్యాధికారులు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల నూతన పాదధికారుల వివో, ఓ బి శిక్షణ

**డిండి, అక్షిత ప్రతినిధి :**

డిండి మండల కేంద్రంలోని మహిళా సంఘం కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య సమావేశం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశానికి డి ఆర్ డి ఓ, పిడి, వై,శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మహిళలకు వి ఎల్ ఆర్,అద్దె బస్సులు,సోలార్ ప్లాంట్ లు,డ్రోన్ లు,ప్రమాద బీమా,లోన్ బీమా సెర్ప్( పేదరిక నిర్మూలన) అంశాలపై ఆయన మహిళలకు వివరించారు. సంఘ బంధం వివో ఓబీ (అధ్యక్షులు, కార్యదర్శి,కోశాధికారి) పదాధికారుల శిక్షణలో వారి విధులు, బాధ్యతలు సామాజిక అంశాలు సంఘ జీవనోపాదుల పెంపుదలపై సుదీర్ఘంగా తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి ఆర్ డి ఓ పీడీ వై శేఖర్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో శిక్షణ ఎమ్మెస్ అధ్యక్షురాలు ఎనమల్ల అనిత,కార్యదర్శి జి జయమ్మ,కోశాధికారి ఎండీ షబానా,ఏపీఎం పురుషోత్తం,సీసీ లు ఎం లక్ష్మయ్య,జి వెంకటేశ్వర్లు, బి ఆంజనేయులు, ఎన్ మల్లేష్, సెర్ప్ సీనియర్ సీఆర్పీ లు ఏ, వజ్రమ్మ, బి, పూలమ్మ,అకౌంటెంట్ శారద, కంప్యూటర్ ఆపరేటర్ కే, పీటర్ వివిధ గ్రామాల పదాధికారులు హాజరయ్యారు.

